ఈనాడు
అమరావతి
గుంటూరు
శనివారం అక్టోబరు 19, 2024

పోలీసు కస్టడీకి నందిగం సురేష్

ఈనాడు, అమరావతి: వైకాపా మాజీ ఎంపీ నందిగం సురేష్‌ను మరోసారి పోలీసు కస్టడీకి మంగళగిరి న్యాయస్థానం అనుమతించింది. తుళ్లూరు మండలం వెలగపూడిలో 2021లో జరిగిన మరియమ్మ హత్య కేసులో అరెస్టు అయిన సురేష్ ప్రస్తుతం గుంటూరు జిల్లా జైలులో ఉన్నారు. ఈ హత్య కేసులో ఆయన ప్రమేయం ఉండటంతో పోలీసు కస్టడీకి కోరుతూ తుళ్లూరు పోలీసులు మంగళగిరి న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేశారు. ఇరువర్గాల వాదనలు విన్న న్యాయస్థానం.. సురేష్‌ను శని, ఆదివారాలు కస్టడీకి అనుమతిస్తూ ఉత్తర్వులిచ్చింది.


పానుగంటి చైతన్య కస్టడీపై తీర్పు రిజర్వు: తెదేపా కేంద్ర కార్యాలయంపై దాడి కేసులో ఏ1గా ఉన్న పానుగంటి చైతన్య అరెస్టయి జైలులో ఉండటంతో పోలీసులు కస్టడీకి కోరుతూ న్యాయస్థానంలో పిటిషన్ వేశారు. దీనిపై శుక్రవారం వాదనలు జరిగాయి. కస్టడీకి ఇచ్చే విషయమై న్యాయస్థానం తీర్పు సోమవారానికి రిజర్వు చేసింది.



లక్ష్యం దిశగా... ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో సౌత్ జోన్ అథ్లెటిక్స్ పోటీల్లో 80 మీటర్ల హర్డిల్స్‌లో సత్తా చాటుతున్న క్రీడాకారులు - న్యూస్‌టుడే, ఏఎన్‌యూ

సూర్య @ మంగళగిరి

- నియోజకవర్గ వ్యాప్తంగా సౌర వెలుగులు
- 89,835 ఇళ్లపై అమర్చాలని నిర్ణయం
- మంత్రి లోకేశ్ చొరవతో అమల్లోకి ప్రాజెక్టు



ఈనాడు - అమరావతి

మంగళగిరి నియోజకవర్గ ప్రజలకు విద్యుత్తు బిల్లుల నుంచి ఉపశమనం కలిగించేందుకు మంత్రి నారా లోకేశ్ కార్యాచరణ ప్రణాళికతో ముందుకెళ్తున్నారు. ఉచిత విద్యుత్తును వినియోగిస్తున్నవారు మినహా మిగిలినవారందరికీ సౌర విద్యుత్తును అందుబాటులోకి తీసుకురానున్నారు.

ఈ మేరకు 89,835 ఇళ్లపై సౌర పలకలు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. లబ్ధిదారులపై భారం పడకుండా కేంద్రం నుంచి ప్రధానమంత్రి సూర్యఘర్ యోజన కింద వచ్చే రాయితీ సొమ్ముతోపాటు బ్యాంకు నుంచి రుణం ఇప్పించనున్నారు. లబ్ధిదారులు తమ వాటాగా కేవలం రూ. 10 వేలు చెల్లిస్తే సౌర యూనిట్ ఏర్పాటవుతుంది. ఈ కార్యక్రమాన్ని సాధ్యమైనంత త్వరగా పూర్తి చేసేందుకు యంత్రాంగం ప్రయత్నిస్తోంది.

విద్యుత్తు వినియోగం భారీగా పెరుగుతున్న నేపథ్యంతో బిల్లుల భారం భరించలేని విధంగా ఉంటోంది. ఈ క్రమంలో సౌర శక్తిని ప్రోత్సహించడానికి కేంద్రం రాయితీ ఇస్తోంది. ఇంటి కప్పుపై సౌర పలకల ఏర్పాటు ద్వారా కరెంటు ఉత్పత్తి చేసి బిల్లు భారం తగ్గించుకోవచ్చు.

పలకల అమరిక పూర్తయి విద్యుత్తు శాఖ తనిఖీ పూర్తి చేసిన నెల రోజుల్లో వినియోగదారుల ఖాతాకు రాయితీ సొమ్మును కేంద్రం జమ చేస్తోంది.

ఈ పథకాన్నే మంగళగిరి నియోజకవర్గవ్యాప్తంగా అమలు చేయబోతున్నారు. ఇంటిపై 3 కిలోవాట్ల సామర్థ్యం ఉన్న యూనిట్‌ను ఏర్పాటు చేస్తారు. దీనిద్వారా రోజుకు 12 యూనిట్లు ఉత్పత్తి అవుతుంది. అంటే నెలకు 360 యూనిట్లు. సగటున 320 యూనిట్లను మాత్రమే పరిగణనలోకి తీసుకుని లెక్కిస్తే రూ. 1,673 విలువైన విద్యుత్తు ఉత్పత్తి అయినట్టు లెక్క. ప్రస్తుతం 320 యూనిట్లకు వస్తున్న బిల్లు రూ. 1,873. ఇందులో సోలార్ విద్యుత్తు ద్వారా రూ. 1,673 ఆదా కాగా లబ్ధిదారుడు రూ. 200 చెల్లిస్తే సరిపోతుంది. ఆదా అయిన మొత్తం రూ. 1,673లో బ్యాంకు వాయిదాకు రూ. 1,090 చెల్లించాల్సి ఉంటుంది. నెలకు 320 యూనిట్లకంటే ఎక్కువ వాడుకుంటే ఆరు నెలలకోసారి విద్యుత్తుశాఖ ఏపీఈఆర్‌సీ యూనిట్‌కు నిర్ణయించిన ధరను తిరిగి వినియోగదారుడికి చెల్లిస్తుంది.

కిలోవాట్‌కు సగటున 4 యూనిట్లు..

కిలోవాట్ సామర్థ్యం ఉన్న సౌర పలకల యూనిట్ ఏర్పాటుకు 80 చదరపు అడుగుల స్థలం అవసరం. మూడు కిలోవాట్ల సామర్థ్యానికి 240 చదరపు అడుగుల స్థలం అవసరమవుతుంది. ఒక కిలోవాట్‌కు రోజుకు సగటున 4 యూనిట్లు ఉత్పత్తి అవుతుంది. ఒకసారి పలకలు ఏర్పాటు చేసుకుంటే 25 ఏళ్లపాటు ఉత్పత్తి అవుతుంది. నెట్‌మీటరింగ్ ఏర్పాటు చేసుకుని ఇంటిపైకప్పుపై ఉత్పత్తి అయిన కరెంటును గ్రిడ్‌కు అనుసంధానిస్తారు. వినియోగించుకున్న విద్యుత్తులో సౌర ఉత్పత్తిని మినహాయించుకుని మిగిలిన యూనిట్లకు సొమ్ము వసూలు చేస్తారు.

నియోజకవర్గంలో ప్రాజెక్టు అమలు ఇలా...

సౌర పలకలు అమర్చడానికి అనువైన ఇళ్లు	89,835
ఒక్కో ఇంటిపై అమర్చే పలకల సామర్థ్యం	3 కిలోవాట్లు
ఒక్కో ఇంటికయ్యే వ్యయం	రూ. 1,85,000
ప్రాజెక్టు జీవితకాలం	25 ఏళ్లు
వినియోగదారుని వాటా	రూ.10 వేలు
రాయితీగా అందించే సొమ్ము	రూ.78 వేలు
బ్యాంకు నుంచి రుణం	రూ.97,000
నెలకు ఉత్పత్తి అయ్యే యూనిట్లు	320
బ్యాంకుకు చెల్లించాల్సిన నెలవారీ వాయిదా	రూ.1,090
నెలవారీ వాయిదాలు చెల్లించాల్సిన కాలం	10 ఏళ్లు
నెలకు ఆదా అయ్యే సొమ్ము	రూ.583
ఏడాదికి ఆదా అయ్యే సొమ్ము	రూ. 6,996
వెచ్చించిన సొమ్ము రావడానికి పట్టే సమయం	8 ఏళ్లు
తొలి పదేళ్లు ఆదా అయ్యే మొత్తం	రూ. 1,21,713
ఆ తర్వాత 15 ఏళ్లలో ఆదా అయ్యే సొమ్ము	రూ. 7,05,655
25 ఏళ్లలో ఆదా అయ్యే మొత్తం	రూ. 8,27,369

ప్రేమ విఫలమై.. మనసు వికలమై..

యువజంట బలవన్మరణం

పెదకాకాని, నందిగామ, న్యూస్‌టుడే: వారి అభిరుచులు కలిశాయి.. మనసులు కలిశాయి.. ప్రేమతో చేరువై.. ఏడు అడుగులతో ఒక్కటై.. కలకాలం కలిసి జీవించాలని కలలు కన్నారు. వీరి ప్రేమకు గుర్తుగా ఒకరి చేతిపై మరొకరి పేరు పచ్చబొట్టు వేయించుకున్నారు. ప్రేమ, పెళ్లి విషయం పెద్దల దృష్టికి తీసుకెళ్లగా సమ్మతించ లేదు. కల చెదిరిందని తలచారు.. కలసి ఉండలేమని తల్లడిల్లారు. విడిపోలేక.. ఏకంగా లోకాన్నే వీడి వెళ్లిపోయారు. రైలు కిందపడి ఆత్మహత్య చేసుకుని కన్నవారికి పుట్టెడు దుఃఖాన్ని మిగిల్చారు. ఈ విషాద ఘటన గుంటూరు జిల్లా పెదకాకానిలో శుక్రవారం తెల్లవారుజామున జరిగింది. రైల్వే పోలీసులు, స్థానికులు, బంధువుల కథనం ప్రకారం.. పెదకాకానికి చెందిన దానబోయిన సాంబశివరావు, సామ్రాజ్యం చిన్న కుమారుడు మహేష్ (22), ఎన్టీఆర్ జిల్లా నందిగామ మండలం రుద్రవరానికి చెందిన నంద్రు వెంకయ్య (లేటు), విజయల చిన్న కుమార్తె శైలజ (20) రెండేళ్ల కిందట హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు సెల్ షోరూంలో పనిచేశారు. వారి పరిచయం ప్రేమగా మారింది. కొన్ని నెలల కిందట ప్రేమ విషయం వారు పెద్దలకు చెప్పగా పెళ్లికి నిరాకరించారు. అతను డిప్లొమో చేయగా.. ఆమె ఇంటర్ చదువుకుంది. ఇటీవల శైలజ గుంటూరు వచ్చి ఓ ప్రైవేటు ఆసుపత్రిలో రిసెప్షనిస్టుగా, మహేష్ ప్రైవేటు ఉద్యోగం చేస్తున్నారు. యువతి స్థానికంగా గది అద్దెకు తీసుకొని ఉంటోంది. మహేశ్ కొన్ని రోజుల కింద ఇంటి నుంచి బయటకు వచ్చి ఆమెతో కలిసి ఉంటున్నారు. కుమారుడు ఇంటికి రాకపోవడం, సెల్‌ఫోన్ స్విచ్ ఆఫ్‌లో ఉండడంతో 'మహేష్ నీకు నచ్చినట్లు, నువ్వు చెప్పినట్లు చేస్తాను' అని తండ్రి వాయిస్ మెసేజ్ పంపారు. 'నేను శుక్రవారం సాయంత్రం వస్తాను' అని మహేశ్ సమాధాన సందేశం ఇచ్చారు. మరోవైపు ఈ నెల 10న తన సోదరికి శైలజ ఫోన్ చేసి ఇంటికి వస్తున్నట్లు తెలిపారు. 15 వరకు రాకపోవడంతో ఈ నెల 16న తన కుమార్తె కనిపించటం లేదని నందిగామ పోలీసులకు కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేయగా మిస్సింగ్ కేసుగా జీరో ఎఫ్ఐఆర్ నమోదు చేసి గుంటూరు కొత్తపేట పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఈ విషయం వారికి తెలియడంతో పెద్దలు తమ పెళ్లి చేయరని భావించి మనస్తాపంతో పెదకాకాని శివారులో రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నారు. అంతకు ముందు యువతి తన తల్లికి ఫోన్ చేసి పెదకాకాని రావాలని చెప్పి ఫోన్ కట్ చేసింది. రైల్వే పోలీసులు ఘటనా స్థలికి వెళ్లి మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం గుంటూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు.



తమ ప్రేమకు గుర్తుగా పచ్చబొట్టు చూపిస్తున్న శైలు, మహేష్

రాజధాని రైతుల కౌలు సమస్యలు పరిష్కరిస్తాం

సీఆర్డీఏ అదనపు కమిషనర్ హామీ



రైతుల సమస్యలు వింటున్న సీఆర్డీఏ కమిషనర్ ప్రవీణ్ చంద్

తుళ్లూరు, న్యూస్‌టుడే: రాజధాని రైతుల కౌలు చెల్లింపుల సమస్యలను సాధ్యమైనంత త్వరలో పరిష్కరిస్తామని సీఆర్డీఏ అదనపు కమీషనర్ జి.సూర్యసాయి ప్రవీణ్‌చంద్ తెలిపారు. శుక్రవారం తుళ్లూరులోని సీఆర్డీఏ ప్రాంతీయ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో పాల్గొన్న ఆయన రైతుల సమస్యలను తెలుసుకున్నారు. అర్జీలను పరిష్కరించాలని అధికారులకు సూచించారు. రైతులు, అసైన్డ్ రైతుల కౌలు, రిటర్నబుల్ ప్లాట్ల రిజిస్ట్రేషన్‌లు, గ్రామ కంఠాలు, ల్యాండ్ పూలింగ్, గతంలో భూ సేకరణకు వచ్చినవి తదితర సమస్యలపై మొత్తం 87 అర్జీలు వచ్చాయి. రాజధాని భూములకు సంబంధించి 79, ప్రణాళిక విభాగానికి సంబంధించి 4, సామాజిక విభాగం, కార్యాలయ విభాగం, ఎస్టేట్స్ పరిధిలో ఒక్కోటి చొప్పున అర్జీలు వచ్చాయి. కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు ఎం.విశ్వేశ్వరనాయుడు, కె.స్వర్ణమేరి, బి.సాయి శ్రీనివాస్‌నాయక్, జి.భీమారావు, డీసీడీవో బొర్రా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

పూర్వ వైభవం దిశగా ఏఎన్‌యూ

ఎ.ఎన్.యు, న్యూస్‌టుడే: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో క్రీడల నిర్వహణలో పూర్వ వైభవం సంతరించుకుంటోంది. ఏఎన్‌యూలో దాదాపు రూ.14 కోట్లతో నిర్మించిన సింథటిక్ మైదానాన్ని 2017లో పూర్తి చేశారు. అప్పుడు అధికారంలో ఉన్న తెదేపా ప్రభుత్వం క్రీడలకు అధిక ప్రాధాన్యం ఇచ్చి రాష్ట్రంలోనే తొలిసారిగా సింథటిక్ మైదానాన్ని నిర్మించింది. ఎలాంటి వాతావరణంలోనైనా క్రీడల నిర్వహణకు అనుగుణంగా దీనిని నిర్మించారు. చుట్టూ ఫ్లడ్‌లైట్లు ఏర్పాటు చేశారు. క్రీడా మైదానం అందుబాటులోకి రాగానే జాతీయ స్థాయి క్రీడలు నిర్వహించారు. 2017 నుంచి 2019 వరకు 8 జాతీయ స్థాయి టోర్నమెంట్లు నిర్వహించారు. ఆ తర్వాత వైకాపా అధికారంలోకి వచ్చిన తర్వాత క్రీడలకు ప్రాముఖ్యత ఇవ్వలేదు. గత ఐదేళ్లలో కేవలం 11 టోర్నీలు నిర్వహించింది. ఇందులో మూడు రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక, రెవెన్యూ, విద్యుత్ అధికారుల క్రీడలే ఉన్నాయి. ఐదేళ్లలో మూడు మాత్రమే జాతీయ స్థాయి టోర్నమెంట్లకు ఏఎన్‌యూ ఆతిథ్యమిచ్చింది.

★ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాలుగు నెలలోనే పలు టోర్నమెంట్లను ఏఎన్‌యూలో నిర్వహించింది. జూన్‌లో హెచ్‌సీఎల్, హీల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అథ్లెటిక్స్ పోటీలు, అక్టోబరులో 35వ సౌత్ జోన్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్, ఈ క్రీడలు ముగిసిన వెంటనే ఈనెల 20 నుంచి 23 వరకు ఏపీ ఎస్‌పీఎఫ్ క్రీడలు, వచ్చే నెలలో సౌత్ వెస్ట్ మహిళల, పురుషుల అంతర విశ్వవిద్యాలయాల వెయిట్ లిఫ్టింగ్ పోటీలు నిర్వహించనున్నారు. దీంతో మళ్లీ ఏఎన్‌యూలో క్రీడల నిర్వహణకు కూటమి ప్రభుత్వం పెద్ద ఎత్తున సహకారం అందిస్తోందని క్రీడా కారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.



అధునాతన సింథటెక్ మైదానం

ప్రభుత్వ ప్రోత్సాహంతోనే



క్రీడలకు కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తున్నందునే క్రీడల నిర్వహణకు పెద్దపీట వేస్తున్నాం. ఏఎన్‌యూలో అంతర్జాతీయ స్థాయి క్రీడా సౌకర్యాలున్నాయి. అప్పటి తెదేపా ప్రభుత్వ సహకారంతోనే అధునాతన క్రీడా మైదానాన్ని నిర్మించాం. త్వరలోనే మరిన్ని సౌకర్యాలు ఏర్పాటు చేస్తాం. ప్రభుత్వం ఆదేశిస్తే ఎన్ని క్రీడలైనా నిర్వహణకు ఏఎన్‌యూ సిద్ధంగా ఉంది. ఖేలో ఇండియా పథకానికి త్వరలోనే దాఖలు చేస్తున్నాం. **- ఆచార్య గంగాధర్, ఇన్‌ఛార్జి వీసీ**

'నొప్పి' తెలియడం లేదా?

జీజీహెచ్‌లో మార్ఫిన్ మాత్రల కొరత

ఏడాదిగా సరఫరా లేని వైనం

గుంటూరు వైద్యం, న్యూస్‌టుడే

క్యాన్సర్ తీవ్రంగా ముదిరిన దశలో ఎదురయ్యే పెద్ద సమస్య తీవ్రమైన నొప్పి. దీన్ని సమర్థంగా తగ్గించే 'మార్ఫిన్' మాత్రలు సర్వజనాసుపత్రిలో అందుబాటులో లేవు. గతేడాదిగా ఇదే పరిస్థితి. దీని ఖరీదు కేవలం రెండు రూపాయలే. ఇవి విజయవాడలో మాత్రమే దొరుకుతాయి. వీటిని అమ్మాలంటే ప్రభుత్వం నుంచి ప్రత్యేక అనుమతి అవసరం. వైద్యులు ప్రత్యేక నమూనాలో రోగులకు సిఫార్సు చేస్తేనే వీటిని ఇస్తారు. రెండేళ్ల కిందట సర్వజనాసుపత్రికి ఈ మాత్రలు సరఫరా చేసిన గుత్తేదారుకి బకాయిలు చెల్లించలేదు. దీంతో సరఫరా ఆపేశారు. సర్వజనాసుపత్రిలో నిధులు అందుబాటులో ఉన్నా అధికారుల పర్యవేక్షణ లోపం వల్ల సకాలంలో చెల్లించకపోవడంతోనే ఈ పరిస్థితి ఏర్పడింది. అంతిమంగా రోగులే నష్టపోతున్నారు.

★ క్యాన్సర్ వ్యాధిని నయం చేయడం కష్టమైనప్పుడు రోగిని ఆ స్థితిలో వదిలేయకుండా తీవ్రమైన నొప్పి నుంచి ఉపశమనం కోసం ఈ మార్ఫిన్ మాత్రలను ఇస్తుంటారు. ★ మన రాష్ట్రంతోపాటు తెలంగాణ రాష్ట్రంలోని ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్స పొందిన రోగులు చివరి దశలో గుంటూరు సర్వజనాసుపత్రికి వస్తున్నారు. వీరిని అక్కున చేర్చుకుని చికిత్స అందించేందుకు వైద్య నిపుణులు అందుబాటులో ఉన్నారు. మాత్రల కొరత వల్ల వీరు సైతం ఏమీ చేయలేకపోతున్నారు. ★ దీనిపై సంబంధిత అధికారి మాట్లాడుతూ ఇటీవలే గుత్తేదారుకు కొంత మొత్తం చెల్లించామని, మిగిలిన బకాయిలు చెల్లించేందుకు దస్త్రాన్ని సిద్ధం చేశామని తెలిపారు.

ఇంద్రగిరికి.. నవశోభ





ఈనాడు, అమరావతి
న్యూస్‌టుడే, ఇంద్రకీలాద్రి

13.50 లక్షల మంది వచ్చారని అంచనా

దసరా ఉత్సవాలు, భవానీల దీక్షవిరమణ సందర్భంగా ఈఏడాది రికార్డుస్థాయిలో భక్తులు తరలివచ్చారు. ఈనెల 3 నుంచి 14 వరకు.. 12 రోజుల్లో ఏకంగా 13.50 లక్షల మందికి పైగా భక్తులు తరలివచ్చారని అంచనా వేశారు. మూలా నక్షత్రం స్థాయిలో రెండు లక్షలకుపైగా భక్తులు ఏకంగా మూడు రోజులు పోటెత్తారు. మూలానక్షత్రంతోపాటు విజయదశమి, ఆ మరుసటి రోజూ భారీగా భక్తులు తరలివచ్చారు. ఈసారి ఆలయానికి ఆదాయం కూడా భారీగా వచ్చింది. హుండీ ఆదాయమే.. రూ.9 కోట్ల వరకూ ఉంటుందని అంచనా.



హుండీలపై రూ.9 కోట్లకు పైగా ఆదాయం

ఆలయంలో 46 హుండీలు దసరాలో నిండిపోగా వాటిని బ్యాగ్‌లలో మూటకట్టి ఆలయ స్ట్రాంగ్‌రూమ్‌లో దాచారు. వాటిలో ఈనెల 16న 180 బ్యాగులను లెక్కించగా.. రూ.3.50 కోట్లు వచ్చాయి. ఈనెల 17న మిగిలిన 120 బ్యాగులను లెక్కించగా.. రూ.2.76 కోట్ల ఆదాయం వచ్చిది. ఇవికాక మరో 22 హుండీలు ప్రధాన ఆలయం పరిసరాల్లో లెక్కించాల్సినవి ఉన్నాయి.

ఆదాయం అపూర్వం

దసరా రోజుల్లో ప్రతిరోజు హుండీలు నిండిపోతుండగా.. వాటిని భక్తుల దర్శనాలు రాత్రి వేళ నిలిపిన సమయంలో ఈవో, డిప్యూటీ ఈవో, ఏఈవో సమక్షంలో వీడియో తీస్తూ.. బ్యాగుల్లో నింపారు. అలా 12 రోజుల వేడుకల్లో 300 బ్యాగుల్లో డబ్బులు నింపి స్ట్రాంగ్ రూంలో భద్రపరిచారు.

ధ్వజ శోభితం

కనక దుర్గమ్మకు ఈసారి కానుకలు భారీగా వచ్చాయి. ఓ దాత ఏకంగా రూ.2.50 కోట్ల విలువైన వజ్రాలు పొదిగిన కిరీటాన్ని ఇచ్చారు. ఇవికాక ఇప్పటివరకూ లెక్కించిన హుండీల్లో 412 గ్రాముల బంగారం, 16 కిలోల వెండి వచ్చింది. ఇంకా లెక్కించాల్సిన 22 హుండీల్లోనూ బంగారం, వెండి కానుకలు భారీగానే ఉంటాయని అధికారులు అంచనా వేశారు.

లడ్డూ వైభవం

దుర్గగుడి చరిత్రలోనే తొలిసారి దసరాల్లో 27లక్షలకు పైగా లడ్డూలు అమ్మారు. ముందే లడ్డూ ప్రసాదం సిద్ధం చేసి ఉంచారు. విజయదశమి, తర్వాత రెండు రోజుల్లో ముందు జాగ్రత్తగా అందరికీ ప్రసాదం అందేలా ఒక్కో భక్తునికి ఐదు లడ్డూలను మాత్రమే ఇచ్చారు. ఈసారి ఆరు లడ్డూలను కలిపి ఒక ప్యాకెట్ అమ్మడంతో పెద్దఎత్తున కొన్నారు.

అన్న ప్రసాదం

అమ్మ దర్శనానికి తరలివచ్చిన భక్తుల ఆకలి తీర్చేలా ప్రణాళిక, కార్యాచరణతో సాగారు. అత్యంత ప్రీతిపాత్రమైన అన్నప్రసాదం, అల్పాహారం ఇచ్చారు. రెండు లక్షల మందికి పైగా భక్తులకు అన్నప్రసాదం అందించారు. 3 లక్షలపైగా మజ్జిగ ప్యాకెట్లు.. 14 వేల లీటర్ల వేడిపాలు అందించారు.

సుజలం సుఫలం

గతంలో ఎన్నడూ లేనివిధంగా మంచినీటి బాటిళ్లను పెద్దఎత్తున అందించారు. నిరుడు వరకు కేవలం వాటర్ ప్యాకెట్లను ఇచ్చే వాళ్లు. ఈసారి పది రోజుల్లో 19.58 లక్షల వాటర్ బాటిళ్లను అందజేశారు. దీనిపై భక్తులు కూడా సంతృప్తి వ్యక్తం చేశారు.

వేడుకల్లో ఇబ్బందులు ఏమున్నాయనేది భక్తుల నుంచే నేరుగా కనుక్కునేందుకు ఐవీఆర్ఎస్ ద్వారా నిత్యం వేల మందికి ఫోన్ చేసి తెలుసుకున్నారు. ఆ మేరకు సమస్యలను వెంటనే పరిష్కరించగలిగారు. సాంకేతికత మేళవించి భక్తుల సంఖ్యను లెక్కించారు.

వెలుగు తోరణం

ప్రకాశం బ్యారేజీ పక్కన కృష్ణా నది తీరం నుంచి లేజర్ షో ద్వారా.. ఇంద్రకీలాద్రిపై డిజిటల్ బొమ్మలు పడేలా చేస్తూ.. అమ్మవారి చరిత్రను చెప్పిన విధానం కూడా భక్తులను ఈసారి విశేషంగా ఆకట్టుకుంది. మరోవైపు నిత్యం కృష్ణమ్మకు హారతులు ఇవ్వడం భారీగా ప్రజలు తరలివచ్చి వీక్షించి తరించారు.

సమన్వయ ఫలం

మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, కమిషనర్ సత్యనారాయణ పర్యవేక్షణలో.. ఈవో రామారావు, అధికారులు రాత్రింబవళ్లు ఆలయ పరిసరాల్లోనే ఉండి.. సఫలీకృతం అయ్యారు. ప్రధానంగా కలెక్టర్ సృజన, పోలీసు కమిషనర్ రాజశేఖర్‌బాబు.. నిత్యం పర్యవేక్షణతోనే విజయవంతం చేయగలిగారు. గత పాలకుల హయాంలో వెలిసిపోయిన ఆలయాన్ని.. ఈసారి రంగులతో మెరిపించారు.

విశిష్ట సేవలు

రూ. 500, రూ. 300, రూ. 100 టిక్కెట్ల విక్రయాలతో రూ. 2.80 కోట్ల ఆదాయం వచ్చింది. 27 లక్షల లడ్డూలతో రూ. 4.05 కోట్లు సమకూరింది. ప్రత్యేక కుంకుమార్చన పూజలతో ఆదాయం వచ్చింది.







నవంబరు 10 నుంచి అగ్నివీర్ ఆర్మీ నియామక ర్యాలీ

రాయచోటి, న్యూస్‌టుడే : వైఎస్ఆర్ జిల్లా కడప డీఎస్ఏ స్టేడియంలో నవంబరు 10 నుంచి అగ్నివీర్ ఆర్మీ నియామక ర్యాలీ నిర్వహిస్తున్నామని ఆర్మీ నియామక అధికారి కల్నల్ పునీత్‌కుమార్ పేర్కొన్నారు. అగ్నివీర్ జనరల్ డ్యూటీ, టెక్నికల్, కార్యాలయ సహాయకులు, స్టోర్ కీపర్ టెక్నికల్, ట్రేడ్మెన్‌ల నియామకానికి దరఖాస్తులు చేసుకుని అడ్మిట్ కార్డులు పొందిన కర్నూలు, నెల్లూరు, అనంతపురం, వైఎస్ఆర్, గుంటూరు, ప్రకాశం, చిత్తూరు, నంద్యాల, బాపట్ల, పల్నాడు, తిరుపతి, అన్నమయ్య, సత్యసాయి జిల్లాల్లో అర్హులైన అభ్యర్థులు హాజరు కావాల్సి ఉంటుందన్నారు.

కాచిగూడ రైలు రద్దు

గుంటూరు రైల్వే, న్యూస్‌టుడే: గుంటూరు రైల్వే డివిజన్ పరిధిలో ఇంజినీరింగ్ పనులు జరుగుతున్నందున నవంబరు 1 నుంచి 30వ తేదీ వరకు కాచిగూడ-నడికుడి-కాచిగూడ మధ్య నడిచే రైలు(07791/07792)ను రద్దు చేసినట్లు మండల రైల్వే అధికారి తెలిపారు. ఈ నెల 21, 22 తేదీల్లో రేపల్లె నుంచి సికింద్రాబాద్ వెళ్లే రైలు(17646) రేపల్లెలో 75 నిమిషాలు ఆలస్యంగా ప్రారంభమవుతుందని పేర్కొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ విజయదుందుభి మోగించాలి

పట్టాభిపురం, న్యూస్‌టుడే: త్వరలో జరిగే గుంటూరు-కృష్ణా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ విజయదుందుభి మోగించాలని ప్రత్తిపాడు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు పిలుపునిచ్చారు. తెదేపా జిల్లా కార్యాలయంలో శుక్రవారం ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ల నమోదుపై విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే రామాంజనేయులు మాట్లాడుతూ 'పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థిగా మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ పోటీ చేస్తున్నారు. ఓటరు నమోదుకు తక్కువ సమయం ఉంది. దీనిని దృష్టిలో పెట్టుకుని పట్టభద్రులందరూ ఓటరుగా నమోదు కావాలి. దీనిని ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలి'. అని పేర్కొన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటరు నమోదుకు ఎన్నికల సంఘం అవకాశం కల్పించిందన్నారు. తెదేపా శ్రేణులు ఓటర్ల నమోదు కార్యక్రమాన్ని సీరియస్‌గా తీసుకువాలని సూచించారు. ఓటరుగా ఏవిధంగా నమోదు కావాలో దిశానిర్దేశం చేశారు. అందరూ వీలైనన్ని ఎక్కువ ఓట్లు చేర్పించాలన్నారు. కార్యక్రమంలో పరిశీలకురాలు భీమినేని వందన, తెదేపా నాయకులు జంపని హనుమంతురావు, నక్కల అగస్టీన్, గింజుపల్లి వెంకటేశ్వరరావు, కొల్లా వీరయ్యచౌదరి, మన్నవ వంశీకృష్ణ, నువ్వుల సునీల్, గింజుపల్లి శివరాం ప్రసాద్, మన్నవ పూర్ణచంద్రరావు, పంచుమర్తి శేషు, కల్లూరి అవినాష్ తదితరులు పాల్గొన్నారు.



ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న రామాంజనేయులు, రాజేంద్రప్రసాద్

ఉత్సాహంగా అథ్లెటిక్స్ పోటీలు



హైజంప్‌లో క్రీడాకారుడు



హెప్టథ్లాన్‌లో..



పోల్ వాల్ట్ దూకుతూ..

ఏ.ఎన్.యు, న్యూస్‌టుడే: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో జరుగుతున్న సౌత్ జోన్ అథ్లెటిక్స్ పోటీలు ఉత్సాహంగా సాగుతున్నాయి. రెండో రోజు శుక్రవారం 32 పతకాలతో తమిళనాడు అగ్రస్థానంలో, తరవాత స్థానంలో కర్ణాటక ఉంది. ఆతిథ్య జట్టు 8 పతకాలు సాధించింది. తెలంగాణ 10 పతకాలతో రాణించింది.

★ **అండర్-20** పురుషుల 200 మీటర్ల పరుగు పందెంలో ఏపీ క్రీడాకారుడు శెట్టి లోహిత్ మూడో స్థానంలో నిలిచారు. ఇదే విభాగంలో 3వేల పరుగుపందెం పోటీలో చంద్రశేఖర్ ప్రసాద్ బంగారు మొదటి స్థానాన్ని కైవసం చేసుకున్నారు. డిస్కస్ త్రోలో వికాస దాసరి రెండో స్థానంలో నిలిచారు. 400 మీటర్ల రిలే పరుగు పందెంలో తెలంగాణ క్రీడాకారులు రెండో స్థానంలో నిలవగా.. ఏపీ మూడో స్థానాన్ని కైవసం చేసుకుంది. ఇదే విభాగంలో మహిళల 400 మీటర్ల రిలే పరుగు పందెంలో ఏపీ క్రీడాకారిణులు మూడో స్థానంలో నిలిచారు.

★ **అండర్ 18** పురుషుల విభాగం 200 మీటర్ల పరుగు పందెంలో శేషు దుడ్డు, 1000 మీటర్ల పరుగుపందెంలో వెంకటరత్నం రెడ్డి ప్రథమ స్థానంలో నిలిచారు. తెలంగాణకు చెందిన మహేష్ రెండో స్థానాన్ని కైవసం చేసుకున్నారు. అండర్ -18 మహిళల హెప్టథ్లాన్ పోటీలో తెలంగాణ క్రీడాకారిణి శ్రీతేజ మొదటి స్థానం, అండర్-16 బాలుర విభాగం 600మీటర్ల పరుగు పందెంలో మస్తాన్ రెండో స్థానం, ఇదే విభాగంలో 80 మీటర్ల హర్డిల్స్‌లో ఏపీ, తెలంగాణ క్రీడాకారులు మూడు పతకాలను సాధించారు. ఏపీకి చెందిన ధనుష్ తేజా మొదటి స్థానాన్ని కైవసం చేసుకోగా మిగిలిన రెండు స్థానాలలో తెలంగాణకు చెందిన సయ్యద్ తాజీం, అన్షు యాదవ్ నిలిచారు. ఇదే విభాగంలో బాలికల లాంగ్ జంప్‌లో వైశాలి మొదటి స్థానం సాధించారు. అండర్-14 బాలుర విభాగంలో నిర్వహించిన ట్రైథాన్‌లో తెలంగాణ క్రీడాకారుడు రాథోడ్ కార్తిక్ మొదటి, ఏపీ క్రీడాకారుడు ధనుష్ రెండో స్థానాన్ని కైవసం చేసుకున్నారు.



200 మీటర్ల పరుగు పందెంలో ఏపీ క్రీడాకారుడు లోహిత్ (తృతీయ స్థానం)

మానవ హక్కులపై ముఖాముఖి నేడు

గుంటూరు సాంస్కృతికం, న్యూస్‌టుడే: ఇంటాక్ సంస్థ ఆధ్వర్యంలో గుంటూరు కలెక్టర్ బంగ్లా రోడ్డులోని భారతీయ విద్యాభవన్ బొమ్మిడాల శ్రీకృష్ణమూర్తి ఆడిటోరియంలో జాతీయ మానవ హక్కుల కమిషన్ ఛైర్‌పర్సన్ విజయ భారతి సయాని(దిల్లీ)తో ముఖాముఖి శనివారం జరుగుతుందని ఇంటాక్ రాష్ట్ర సహ సమన్వయకర్త ఎస్వీఎస్ లక్ష్మీనారాయణ, భారతీయ విద్యా భవన్ కార్యదర్శి పి.రామచంద్రరాజు శుక్రవారం ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. శనివారం సాయంత్రం అయిదు గంటలకు జరిగే కార్యక్రమంలో కలెక్టర్ నాగలక్ష్మి, ఎస్పీ సతీష్ కుమార్ పాల్గొంటారని తెలిపారు. నేటి యువతకు మానవ హక్కులపై అవగాహన కలిగించేందుకు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

50,503 మిర్చి బస్తాల విక్రయం

మిర్చియార్డు, న్యూస్‌టుడే: గుంటూరు మిర్చియార్డుకు రైతులు శుక్రవారం 43,523 బస్తాలు తరలించారు. గత నిల్వలతో కలిపి 50,503 బస్తాలు విక్రయాలు జరిగాయి. అమ్మకాలు ముగిసే సమయానికి యార్డులో 19,806 బస్తాలు నిల్వ ఉన్నాయి. నాన్ ఏసీ కామన్ వెరైటీ మిర్చి రకాల సగటు ధర రూ.8,200-16,000, నాన్ ఏసీ స్పెషల్ వెరైటీ మిర్చి రకాల సగటు ధర రూ.8,000-18,500, తాలు మిర్చికి రూ.5,000-11,500 ధర లభించింది. ఏసీ కామన్ వెరైటీ మిర్చి రకాల సగటు ధర రూ.8,500-17,000, ఏసీ స్పెషల్ వెరైటీ మిర్చి రకాల సగటు ధర రూ.10,000-15,000, తాలు మిర్చికి రూ.5,000-10,500 ధర లభించింది.

గుంటూరు పశ్చిమలో 19.4 మి.మీ వర్షపాతం

కలెక్టరేట్(గుంటూరు), న్యూస్‌టుడే: జిల్లాలో గురువారం ఉదయం నుంచి శుక్రవారం ఉదయం వరకు సగటున 3.4 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది. గుంటూరు పశ్చిమ మండలంలో 19.4 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదుకాగా.. చేబ్రోలు 12.6, పెదనందిపాడు 4.5, తెనాలి 4.4, గుంటూరు తూర్పు 4, పెదకాకాని 4, మేడికొండూరు 3.4, తాడికొండ 3.2, ఫిరంగిపురం 2.6, కాకుమాను 2, తుళ్లూరు 1.2, పొన్నూరు 0.2 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది.

24న మెగా ఉద్యోగ మేళా

కలెక్టరేట్(గుంటూరు), న్యూస్‌టుడే: జిల్లా ఉపాధి కార్యాలయం, సమర్థన సంస్థ ఆధ్వర్యంలో 24న మెగా ఉద్యోగ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి అధికారి కె.రామదేవి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 24న ఉదయం హిందూ కళాశాలలో మేళా జరుగుతుందని, ఆసక్తి కలిగిన యువత విద్యార్హత పత్రాలతో పాల్గొనవచ్చని తెలిపారు. వివరాలకు 0863 2350060 నంబరును సంప్రదించవచ్చన్నారు.

చట్టం ఉల్లంఘిస్తే చర్యలు తీసుకోండి

కలెక్టరేట్(గుంటూరు), న్యూస్‌టుడే: గర్భస్థ లింగ నిర్ధారణ చట్టం ఉల్లంఘించిన కేంద్రాలపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో శుక్రవారం జిల్లా స్థాయి మల్టీ మెంబర్ అప్రోప్రియేట్ అథారిటీ కమిటీ సమావేశం నిర్వహించారు. స్కానింగ్ కేంద్రాలపై డెకాయ్ ఆపరేషన్లు నిర్వహించాలని సూచించారు. స్కానింగ్ కేంద్రాలకు వచ్చే గర్భిణుల నుంచి లింగ నిర్ధారణపై అభిప్రాయాలు తీసుకోవాలన్నారు. సమావేశంలో డీఎంహెచ్‌వో విజయలక్ష్మి, డీఐవో శ్రావణ్ బాబు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ నాగలక్ష్మి

పసుపు రైతులకు పరిహారం అందేలా చూడండి

కలెక్టరేట్(గుంటూరు), న్యూస్‌టుడే: దుగ్గిరాలలోని శుభం శీతల గోదాము అగ్నిప్రమాదంలో నష్టపోయిన పసుపు రైతులకు త్వరితగతిన బీమా సంస్థ నుంచి పరిహారం అందించేలా అధికారులు పర్యవేక్షించాలని కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి ఆదేశించారు. తెనాలి సబ్‌కలెక్టర్ సంజనా సింహాతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా న్యూ ఇండియా బీమా కంపెనీ, రెవెన్యూ, అగ్నిమాపక, వ్యవసాయ మార్కెటింగ్, బ్యాంకు అధికారులు శీతల గోదాము యాజమాన్యంతో శుక్రవారం కలెక్టరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. కలెక్టర్ మాట్లాడుతూ శీతల గోదాములో అగ్నిప్రమాదం వల్ల పసుపు పంట దగ్ధమై నష్టపోయిన రైతులకు బీమా కంపెనీ పరిహారం అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. గోదాము యాజమాన్యం నుంచి ఇతర ప్రభుత్వ శాఖల నుంచి క్లెయిమ్‌కు అవసరమైన పత్రాలు తీసుకుని సోమవారం నాటికి ఆయా కంపెనీకు పూర్తి వివరాలు అందించాలన్నారు. బీమా కంపెనీ ప్రతినిధులు మాట్లాడుతూ అగ్నిప్రమాదంలో జరిగిన ఆస్తి నష్టంపై సర్వే పూర్తి చేశామని, అవసరమైన పత్రాలు తీసుకుని సోమవారానికి ప్రధాన కార్యాలయానికి దస్త్రం అందజేస్తామన్నారు. సమీక్షలో డిప్యూటీ కలెక్టర్ లక్ష్మీకుమారి, హెచ్ విభాగ పర్యవేక్షకుడు ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

రోగులకు నగదు రహిత వైద్య సేవలు

కలెక్టరేట్(గుంటూరు), న్యూస్‌టుడే: ఎన్టీఆర్ వైద్య సేవ, ఈహెచ్ఎస్ రోగులకు నగదు రహిత వైద్యాన్ని ఆసుపత్రుల యాజమాన్యాలు అందించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి పేర్కొన్నారు. కలెక్టరేట్‌లోని వీసీ హాలులో డాక్టర్ ఎన్టీఆర్ వైద్యసేవ జిల్లా క్రమశిక్షణ కమిటీ సమావేశం శుక్రవారం జరిగింది. కలెక్టర్ మాట్లాడుతూ ఆరోగ్యమిత్ర సేవలు తప్పకుండా అందుబాటులో ఉండేలా చూసుకోవాలని, లేకుంటే చర్యలు తీసుకుంటామన్నారు. ఈహెచ్ఎస్ పథకం కింద ఉద్యోగులు, పింఛనర్లు నెట్‌వర్క్ ఆసుపత్రులకు వచ్చినపుడు వైద్య సేవలు సకాలంలో అందించాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో వచ్చిన ఫిర్యాదులపై సమగ్రంగా విచారించి రోగులకు చికిత్స సమయంలో ఖర్చు పెట్టిన డబ్బులను తిరిగి వారం రోజుల్లో అందించాలన్నారు. చికిత్స అనంతరం వెళ్లే రోగులకు అన్ని సేవలు నగదు రహితంగా జరిగాయా.. లేదో తెలుసుకుని, మందులు, పరీక్షలకు డబ్బులు వెచ్చిస్తే తిరిగి అందించాలని ఆదేశించారు. సమావేశంలో డీఎంహెచ్‌వో విజయలక్ష్మి, జేడీ అడ్మిన్ సుధారాణి, డీసీహెచ్ఎస్ మజీదబి, ఆరోగ్యశ్రీ జిల్లా సమన్వయకర్త విజయ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

వైద్య కళాశాలల్లో నైపుణ్యాల ప్రయోగశాలలు

గుంటూరు వైద్యం, న్యూస్‌టుడే: గుండె కొట్టుకునే లయలో తేడాలు ఉన్నాయా.. ఆస్థమా, న్యూమోనియాలో ఊపిరితిత్తుల శబ్దం ఎలా ఉంటుంది.. కళ్ల కదలికల్లో మార్పు లుంటే.. వ్యాధి నిర్ధారణ ఏవిధంగా చేయాలో ప్రయోగాత్మకంగా వివరిస్తూ వెల్లూరు క్రిస్టియన్ వైద్య కళాశాల ఆచార్యులు ఈజేసీ జేమ్స్ వివరించారు. వైద్య కళాశాలల్లో పని చేస్తున్న బోధనా నిపుణులకు జీఎంసీలో ఏర్పాటుచేసిన శిక్షణ కార్యక్రమం శుక్రవారం రెండో రోజు కొనసాగింది. జేమ్స్ మాట్లాడుతూ స్టెత్‌తో రోగిని పరీక్షించి వ్యాధి నిర్ధారణ చేయడం అనుభవపూర్వకంగా తెలుసుకోవాలన్నారు. దీనివల్ల జబ్బు నిర్ధారణ వేగంగా జరిగి చికిత్స త్వరగా ప్రారంభించేందుకు వీలవుతుందన్నారు. వ్యాధి నిర్ధారణ పరీక్షల ఫలితాలు వచ్చేవరకూ వేచి ఉండాల్సిన అవసరం ఉండదన్నారు. కృత్రిమ రోగి(ఆర్టిఫిషియల్ పేషెంట్) వలే ఉన్న రబ్బరు బొమ్మల సాయంతో మెలకువలు నేర్చుకోవచ్చన్నారు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించిన ఈ బొమ్మల సాయంతో ఎంతో తెలుసుకోవచ్చన్నారు. తప్పు చేస్తే వెంటనే బొమ్మకు అనుసంధానించిన కంప్యూటర్‌లో తెలిసిపోతుందన్నారు. అందువల్లే వైద్య కళాశాలల్లో నైపుణ్యాల ప్రయోగశాల(స్కిల్ ల్యాబ్)లు ఏర్పాటు చేశారన్నారు. రబ్బరు బొమ్మలపై భయం లేకుండా ఎన్ని సార్లయినా ప్రయోగాలు చేయొచ్చన్నారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలను వైద్య విద్యార్థులకు ఇదే క్రమ పద్ధతిలో నేర్పించాలన్నారు. శిక్షణకు మచిలీపట్నం, విజయవాడ, గుంటూరు, ఒంగోలు, నెల్లూరు ప్రభుత్వాసుపత్రుల నుంచి ఐదుగురు చొప్పున బోధనానిపుణులు హాజరయ్యారు.



కృత్రిమ రోగిని స్టెత్ సాయంతో పరీక్షిస్తున్న వైద్యులు

అప్పుల బాధతో కౌలురైతు ఆత్మహత్య

ప్రత్తిపాడు, న్యూస్‌టుడే : అప్పుల భారంతో ఓ యువరైతు పురుగుల మందు తాగి పొలంలోనే ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీసుల కథనం మేరకు.. ప్రత్తిపాడు మండలం చినకొండ్రుపాడుకు చెందిన గడ్డం గోపాలకృష్ణ(31)కు మాధవితో అయిదేళ్ల కిందట వివాహమైంది. వీరికి నాలుగేళ్ల కుమారుడు. భార్యాభర్తలు తమకున్న ఎకరంతో పాటు మరో నాలుగున్నర ఎకరాల భూమిని కౌలుకు తీసుకొని సాగు చేస్తున్నారు. మూడేళ్ల నుంచి తెగుళ్లు వచ్చి పంట దెబ్బతిని నష్టపోయారు. దీంతో అప్పులు పెరిగాయి. ఈ సంవత్సరం కూడా పత్తి పంట వేశారు. ఈ నేపథ్యంలో గురువారం గోపాలకృష్ణ పొలానికి వెళ్లి పంటను పరిశీలించి, వర్షానికి దెబ్బతింటోందని దిగాలుగా ఇంటికి వచ్చారు. తర్వాత ఇంట్లో ఎవరికి చెప్పకుండా బయటకు వెళ్లిపోయారు. కుటుంబ సభ్యులు రాత్రంతా ఫోన్లు చేస్తున్నా తీయలేదు. శుక్రవారం సోదరుడు హరినారాయణ పొలం వద్దకు వెళ్లి చూడగా గోపాలకృష్ణ మృతి చెంది ఉన్నారు. పక్కనే పురుగుల మందు డబ్బా ఉంది. మృతుడి తల్లి పద్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ప్రత్తిపాడు ఎస్సై నాగేంద్ర చెప్పారు.



గోపాలకృష్ణ (పాతచిత్రం)

లారీ ఢీ.. ఇద్దరు కార్మికుల దుర్మరణం

తుళ్లూరు, తాడికొండ, న్యూస్‌టుడే : తుళ్లూరు తాగునీటి విభాగంలో పని చేస్తున్న ఇద్దరు కార్మికుల హఠాన్మరణంతో గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి. ఉదయం గ్రామంలో ట్యాంకు నుంచి మంచినీరు సరఫరా చేసిన తమ తోటి కార్మికులు మృతి చెందారని తెలియడంతో పంచాయతీ సిబ్బంది దిగ్భ్రాంతికి లోనయ్యారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు...తుళ్లూరుకు చెందిన కంతేటి ఏసు(65), బత్తుల అయ్యప్ప(45) కార్మికులుగా పదేళ్లుగా పని చేస్తున్నారు. ఈ నేపథ్యంలో శుక్రవారం నిడుముక్కలలో ఏసు బంధువుల ఇంటిలో జరిగిన ఓ కార్యక్రమానికి ఇద్దరు హాజరై ద్విచక్ర వాహనంపై తిరుగు ప్రయాణమయ్యారు. తాడికొండ అడ్డరోడ్డు సమీపంలోని స్పిన్నింగ్ మిల్లు దగ్గరకు వచ్చే సరికి వేగంగా వస్తున్న లారీ వీరిని ఢీ కొట్టడంతో ఇద్దరూ అక్కడికక్కడే మృతి చెందారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. తాడికొండ సీఐ వాసు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ప్రమాదానికి కారణమైన వాహనం వివరాల కోసం సమీపంలో నిఘా నేత్రాలను తనిఖీ చేస్తామని చెప్పారు. అయ్యప్పకు భార్య, ఒక కుమార్తె, కుమారుడు. ఏసుకు భార్య, చిన్న కుమార్తె, కుమారుడు ఉన్నారు. పెద్ద కుమార్తె గతంలో మృతి చెందారు.



కంతేటి ఏసు



అయ్యప్ప (పాతచిత్రం)

అగ్రి ఎమ్మెస్సీ, ఎం.టెక్, పీహెచ్‌డీ కోర్సులకు దరఖాస్తు గడువు పొడిగింపు

జిల్లాపరిషత్తు (గుంటూరు), న్యూస్‌టుడే: ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం 2024-25 విద్యా ఏడాదికి ఎన్ఆర్ఐ కోటా కింద అగ్రి ఎంఎస్సీ, ఎం.టెక్, పీహెచ్‌డీ కోర్సుల్లో సీట్ల భర్తీకి దరఖాస్తు గడువును నవంబరు 15 వరకు పొడిగించినట్లు వర్సిటీ రిజిస్ట్రార్ జి.రామచంద్రరావు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు దరఖాస్తులు పూర్తి చేసి వ్యక్తిగతంగా, పోస్టు ద్వారా నవంబరు 15 సాయంత్రం 4 గంటల్లోపు అందజేయాలని కోరారు. వివరాలకు వర్సిటీ వెబ్‌సైట్ www.angrau.ac.in ని చూడాలని సూచించారు.

22, 23 తేదీల్లో బీఎస్సీ కమ్యూనిటీ సైన్స్‌లో ప్రవేశాలకు కౌన్సెలింగ్

జిల్లాపరిషత్తు(గుంటూరు), న్యూస్‌టుడే: బీఎస్సీ (హానర్స్) కమ్యూనిటీ సైన్స్ కోర్సులో ఎన్ఆర్ఐ కోటా కింద 3వ దశలో ప్రవేశాలకు ఈనెల 22, 23 తేదీల్లో ఉదయం 10 గంటలకు గుంటూరుకు సమీపంలోని ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిపాలన భవన్ లాంలో మాన్యువల్ కౌన్సెలింగ్ ఏర్పాటు చేశామని వర్సిటీ రిజిస్ట్రార్ జి.రామచంద్రరావు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఇప్పటికే దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులతో పాటు దరఖాస్తు చేయని అభ్యర్థులు వెబ్‌సైట్ నుంచి దరఖాస్తు డౌన్‌లోడ్ చేసుకుని కౌన్సెలింగ్‌కు హాజరు కావాలని కోరారు. పూర్తి వివరాలకు angrau.ac.in ని సందర్శించాలన్నారు.

బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 130, రిటైల్ ధర - 152, చికెన్ విత్‌స్కిన్ - 220, చికెన్ స్కిన్‌లెస్ - 251.

కృష్ణా జిల్లాలో: వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -130 రిటైల్ ధర 152 చికెన్ విత్ స్కిన్ - 220, చికెన్ స్కిన్‌లెస్ - 251.

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 135, 144, 155 చికెన్ విత్ స్కిన్ - 260 చికెన్ స్కిన్‌లెస్ - 270.

నెక్ సూచించిన కోడిగ్రుడ్ల ధర

ఈరోజు నెక్ విజయవాడ జోన్ సూచించే ప్లాస్టిక్ ట్రే ఫారం- గేటు గుడ్డు ధర 100 గుడ్లకు రూ. 510 (వాణిజ్యం & పరిశ్రమల సమాచారం కోసం) ★ నెక్ విజయవాడ. ఈరోజు ఫారం కోడి ధర కిలో రూ.95/-.

మంగళగిరి

• మంగళగిరి • తాడికొండ • ప్రత్తిపాడు

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

మంగళగిరి: 80085 73111 ప్రత్తిపాడు: 99596 89564 తాడికొండ: 97053 99233

? మంగళగిరి నుంచి బైపాస్ రోడ్డుకు వెళ్లే మార్గంలో పైవంతెన వద్ద గుంత పడింది. దీంతో రాకపోకలకు అసౌకర్యంగా ఉంది.
- నాగవెంకట సాయి కీర్తన, మంగళగిరి

✔ గుంతను పరిశీలించి మరమ్మతులు చేపడతాం. ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకుంటాం. **-అలీంబాషా, కమిషనర్, నగరపాలక సంస్థ, -న్యూస్‌టుడే, మంగళగిరి**

? ముట్లూరులో గుంటూరు వెళ్లే డొంక బురదతో నిండింది. దీన్ని సీసీ రోడ్డుగా నిర్మించక పోవడంతో దశాబ్దాల కాలం నుంచి ఇబ్బందులు పడుతున్నాం. **-బాలస్వామి, స్థానికుడు**

✔ ప్రతిపాదనలు పంపుతున్నాం. త్వరలోనే పనులు ప్రారంభించి పూర్తి చేస్తాం. దీనిపై అన్ని రకాల పరిపాలన పరమైన అనుమతులు అందాయి. **-కిశోర్‌బాబు, ఏఈ,-న్యూస్‌టుడే, వట్టిచెరుకూరు**

? తాడికొండ కంతేరు రోడ్డులోని శ్మశానవాటిక సమీపంలో వ్యర్థాలు పేరుకుపోయాయి. **-ధనేకుల చిన్న, గ్రామస్థుడు**

✔ కంతేరు రోడ్డులో చెత్తను తొలగించి ప్రయాణానికి ఇబ్బంది లేకుండా చేస్తాం. వ్యర్థాలు నిల్వ ఉంచకుండా పారిశుద్ధ్య కార్మికులతో జాగ్రత్తలు పాటిస్తాం.
-హరిబాబు, పంచాయితీ కార్యదర్శి, తాడికొండ

? ప్రత్తిపాడులో బీఎస్ఎన్ఎల్ కార్యాలయం రోడ్డులో కాల్వల్లోని మురుగు, వర్షపు నీరు పొంగి రోడ్లపై నిలుస్తున్నాయి.
-త్రినాథ్, ప్రత్తిపాడు

✔ కాల్వలో పూడిక తీయిస్తాం. మురుగు రహదారిపైకి వెళ్లకుండా చర్యలు తీసుకుంటాం. **-షేక్.ఖాజా, పంచాయతీ ఇన్‌ఛార్జి కార్యదర్శి, ప్రత్తిపాడు** –న్యూస్‌టుడే, ప్రత్తిపాడు

బాధ్యతల స్వీకరణ


కరిముల్లా

పెదనందిపాడు : మండల ఉప తహసీల్దార్‌గా షేక్ కరిముల్లా శుక్రవారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. ఈయన బాపట్ల జిల్లా పిట్టలవానిపాలెం నుంచి ఇక్కడకి బదిలీపై వచ్చారు. ఇక్కడ పని చేసిన కోటేశ్వరరావు సీఆర్‌డీఏ కార్యాలయానికి బదిలీ అయ్యారు. పెదనందిపాడు పంచాయితీ కార్యదర్శిగా శ్వేత, పాలపర్రు వీఆర్వోగా వీరయ్య కూడా విధుల్లో చేరారు.

కార్మికులను ఆదుకోండి

తుళ్లూరు : తాడికొండ అడ్డ రోడ్డు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన తుళ్లూరు పంచాయతీ కార్మికులు అయ్యప్ప, ఏసు కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని రాజధాని పారిశుద్ధ్య కార్మిక సంఘం విజ్ఞప్తి చేసింది. సంఘ గౌరవ అధ్యక్షుడు రవి, సుశీల, గోపిరాజు, సుఖవేణి తదితరులు సంతాపం తెలిపారు.

తెదేపాలో చేరిక



మండలంలోని యామర్రు ఎస్సీ కాలనీకి చెందిన పది కుటుంబాలు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు ఆధ్వర్యంలో శుక్రవారం తెదేపాలో చేరారు. ఎమ్మెల్యే వారికి పసుపు కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. నాయకులు మన్నవ పూర్ణచంద్రరావు, మర్రి సాంబశివరావు, తాటి వీరయ్య తదితరులు పాల్గొన్నారు. **-న్యూస్‌టుడే, వట్టిచెరుకూరు**

ట్రాఫిక్ పద్మవ్యూహంలో ఉండవల్లి..!

ఇరుకుగా నాలుగు రోడ్ల కూడలి
తరచూ రాకపోకలకు అంతరాయం

ఉండవల్లి(తాడేపల్లి), న్యూస్‌టుడే


అస్తవ్యస్తంగా నిలిచిపోయిన వాహనాలు

రాజధాని అమరావతికి ముఖ ద్వారంగా ఉన్న ఉండవల్లిలో ట్రాఫిక్ కష్టాలతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఉదయం కళాశాలలకు వెళ్లే విద్యార్థులు ఒకవైపు, ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగులు, రోజువారీ పనులు చేసుకునే వారు మరోవైపు గ్రామ కూడలి మీదుగా రాకపోకలు సాగిస్తుంటారు. దీంతో ఆయా ప్రాంతంలో రద్దీ ఏర్పడుతోంది. విజయవాడ నుంచి రాజధాని అమరావతికి వెళ్లే ఆర్టీసీ బస్సులతో పాటు వివిధ ప్రైవేటు యూనివర్శిటీలకు చెందిన బస్సులు, రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం, సచివాలయానికి వెళ్లేవారంతా ఇదే మార్గం నుంచి వెళ్తుంటారు. ఈ నేపథ్యంలో ఇరుకుగా ఉన్న ఉండవల్లి కూడలిలో వాహనదారులకు ట్రాఫిక్ కష్టాలు తప్పడం లేదు. ఏదైనా వాహనం కొద్దిసేపు నిలుపుదల చేస్తే మిగిలిన మూడు కూడళ్లల్లో వాహనాలు పెద్ద సంఖ్యలో నిలిచిపోతున్నాయి. అమరావతి కరకట్ట మార్గం ఉన్నప్పటికీ ఆ రోడ్డులో వీఐపీలు, వీవీఐపీలు రాకపోకలు సాగిస్తుంటారు. దీంతో ఉదయం, సాయంత్రం కరకట్టపై ఇతర వాహనాలను అనుమతించరు.

రోడ్లపైనే వ్యాపారాలు...

ఉండవల్లి కూడలిలో ఆక్రమణలు ఫలితంగా రోడ్డు కుంచించుకుపోతోంది. రహదారికి ఇరువైపులా చిరు వ్యాపారులు వ్యాపారం నిర్వహిస్తారు. దీంతో కొనుగోలుదారులు వారి వాహనాలను బండ్ల ఎదుట నిలుపుదల చేస్తున్నారు. దీనికి తోడు ఇరుకు రోడ్డు మధ్యలో డివైడర్‌ను ఏర్పాటు చేశారు. ఫలితంగా వాహనాలు రాకపోకలకు ఆ మార్గం సరిపోక ట్రాఫిక్ నిలిచిపోతోంది. అమరావతి వైపు నుంచి వచ్చే ఆర్టీసీ బస్సులు మలుపులో రోడ్డుపైనే నిలిపేస్తున్నారు. దీని కారణంగా రెండు మార్గాల్లో ట్రాఫిక్ సమస్య తలెత్తుతుంది. దీంతో ఏ సమయంలో ఈ కూడలిలో ట్రాఫిక్ నిలిచిపోతుందో? తెలియక వాహన దారులు, ప్రయాణికులు కష్టాలు పడుతున్నారు.

ప్రయాణికులకు నిలువ నీడలేక...

ఈ సెంటర్‌లో ప్రయాణికులకు అవసరమైన బస్సుషెల్టర్లు లేవు. దీంతో రోడ్లపైనే నిలువకాళ్లపై నిల్చోవాల్సి వస్తోందని పలువురు వాపోతున్నారు. ఇక వర్షం వస్తే చాలు తలదాచుకోవడానికి దుకాణాల వద్దకు పరుగులు పెడుతున్నారు. ప్రధాన కూడలి కావడంతో రహదారిపై ఉన్న ఆక్రమణలు తొలగించి బస్సు షెల్టర్లు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో కూడలిని అభివృద్ధి చేసి పెరిగిన రాకపోకలను క్రమబద్ధీకరణకు చర్యలు చేపట్టాలని, బస్సుషెల్టర్లు నిర్మించాలని ప్రయాణికులు కోరుతున్నారు.

ట్రాఫిక్ సమస్య లేకుండా చూస్తాం

ట్రాఫిక్ నియంత్రణకు పోలీసు సిబ్బందిని నియమించాం. కూడలిలో ఆక్రమణలు పెరిగాయి. నగరపాలక అధికారులతో మాట్లాడి రహదారులపై ఆక్రమణలు లేకుండా చూసి వాహనాలు రాకపోకలకు చర్యలు తీసుకుంటాం. ఇప్పటికే ఉదయం, సాయంత్రం వేళల్లో సిబ్బంది పని చేస్తున్నారు.
- కల్యాణ్ రాజు, సీఐ, తాడేపల్లి

తవ్వారు.. వదిలేశారు

మంగళగిరి, న్యూస్‌టుడే : మండలంలోని చినకాకాని సత్రాల రోడ్డులో వర్షపు నీరు వెళ్లేందుకు సీసీ రోడ్డు వద్ద జరిపిన తవ్వకాలు ప్రమాదభరితంగా ఉందని సీపీఎం నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు శుక్రవారం ఆ ప్రదేశాన్ని వారు పరిశీలించారు. అనేకసార్లు రహదారికి మరమ్మతులు చేయాలని అధికారులను కోరినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. నాయకులు ఈమని అప్పారావు, కోటేశ్వరి, ప్రసాద రెడ్డి, సాంబిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే రాక నేడు

పెదనందిపాడు: పల్లె పండగ- పంచాయతీ వారోత్సవాలు కార్యక్రమంలో భాగంగా శనివారం మండలంలోని కొప్పర్రు, ఉప్పలపాడు, నాగులపాడు, పెదనందిపాడు, వరగాని, అబ్బినేనిగుంటపాలెం, గోగులమూడి గ్రామాల్లో ప్రత్తిపాడు ఎమ్మెల్యే రామాంజనేయులు వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు ఎంపీడీవో శ్రీలక్ష్మి శుక్రవారం తెలిపారు.

ప్రతి ఇంటికి కుళాయి

ప్రత్తిపాడు, న్యూస్‌టుడే : ప్రతి ఇంటికి కుళాయి ఇవ్వడమే జల్‌జీవన్ మిషన్ పథకం లక్ష్యమని జల్ జీవన్ మిషన్ జిల్లా సమన్వయకర్తలు తేజ్ సంగీత్, రంగారావు చెప్పారు. ప్రత్తిపాడు- 1వ సచివాలయంలో సిబ్బందితో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. పథకం అమలుపై అవగాహన కల్పించారు. ఎంపీడీవో శివపార్వతి, ఈవోపీఆర్డీ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

స్పందించారు.. శుభ్రం చేశారు

స్పందనకు వందనం


పోలకంపాడు వద్ద మురుగును ట్యాంకర్లోకి తోడుతున్న నగరపాలక సిబ్బంది

ఉండవల్లి(తాడేపల్లి), న్యూస్‌టుడే : 'అధ్వానం..అపరిశుభ్రం...!' అనే శీర్షిక 'ఈనాడు'లో గురువారం ప్రచురితమైన కథనానికి మంగళగిరి, తాడేపల్లి నగరపాలక అధికారులు శుక్రవారం స్పందించారు. ఈ మేరకు ఉండవల్లి ప్రధాన రహదారిపై నిల్వ ఉన్న చెత్తను తొలగించారు. పోలకంపాడులోని రోడ్డు వెంట రోజుల తరబడి నిలిచిన మురుగును ట్యాంకర్ ద్వారా తోడించారు. ఉండవల్లి కూడలిలో ఏర్పడ్డ గుంతను పూడ్చి రాకపోకలకు అనువుగా తీర్చిదిద్దారు. రహదారిపై పడిన గొయ్యికి తాత్కాలిక పనులు పూర్తిచేసి శాశ్వతంగా సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని నగరపాలక కమిషనర్ అలీం బాషా తెలిపారు.

వర్షాలకు కుళ్లిపోతున్న కాయలు, మొక్కలు


అన్నదాతతో మాట్లాడుతున్న జిల్లా వ్యవసాయాధికారి వెంకటేశ్వర్లు

ప్రత్తిపాడు, న్యూస్‌టుడే : వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో పత్తిలో కాయలు, నాటిన మిరప మొక్కలు కుళ్లిపోతున్నాయని జిల్లా వ్యవసాయ అధికారి ఎన్. వెంకటేశ్వర్లు ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలోని కొండేపాడు, పాతమల్లాయపాలెంలో సాగు చేసిన పంటలను ఆయన శుక్రవారం పరిశీలించారు. రెండు గ్రామాల రైతులతో వేర్వేరుగా మాట్లాడారు. మండల వ్యవసాయాధికారి కె.అరుణ కుమారి, రైతులు పాల్గొన్నారు.

వర్షపు నీటి నిల్వలు తొలగింపు


పనులు పరిశీలిస్తున్న నగరపాలక కమిషనర్ అలీం బాషా

తాడేపల్లి, న్యూస్‌టుడే : నిత్యం వేలాది వాహనాలు రాకపోకలు సాగించే తాడేపల్లి పాత టోల్ గేట్ కూడలిలోని అండర్‌పాస్‌లో శుక్రవారం కురిసిన వర్షానికి నీరు చేరి రాకపోకలకు ఇబ్బందిగా మారింది. దీంతో నగరపాలక కమిషనర్ అలీం బాషా తమ సిబ్బందితో ఆ ప్రాంతాన్ని పరిశీలించి నీటిని బయటకు పంపే పనులను చేపట్టాలని ఆదేశించారు. దీంతో యుద్ధప్రాతిపదికన నీటిని తొలగించే చర్యలు చేపట్టారు. డిప్యూటీ కమిషనర్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా వాల్మీకి మహర్షి జయంతి


పెదవడ్లపూడిలో కేకు కోస్తున్న కిరణ్‌చంద్ తదితరులు

మంగళగిరి : మండలంలోని పెదవడ్లపూడిలో వాల్మీకి మహర్షి జయంతిని శుక్రవారం నిర్వహించారు. ప్రభుత్వం ఆయన జయంతిని రాష్ట్ర పండగగా ప్రకటించడంతో వాల్మీకి బోయ సంఘాలు హర్షం వ్యక్తం చేశాయి. ఈ మేరకు గ్రామంలో వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేకు కోసి సంబరాలు చేసుకున్నారు. తెలుగు యువత రాష్ట్ర కార్యా నిర్వాహక కార్యదర్శి జవ్వాది కిరణ్‌చంద్, బీసీ సెల్ నాయకులు అప్పారావు, మాధవరావు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు సాయం అందించాలంటూ ఆందోళన

తాడేపల్లి, న్యూస్‌టుడే : గత నెలలో కురిసిన వర్షాలకు తాడేపల్లి, మహానాడు, సుందరయ్యనగర్, కృష్ణవేణి నగర్‌లో నష్టపోయిన బాధితులకు నష్టపరిహారం అందించాలని కోరుతూ సీపీఎం ఆధ్వర్యాన శుక్రవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. అనంతరం తమ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహసీల్దార్‌కి అందజేశారు.



రెవెన్యూ కార్యాలయం ఎదుట సీపీఎం నాయకుల నిరసన

అర్ధాంతరంగా ఆగి..
వెతలు మిగిల్చి..


పాలడుగులో ఇలా...

మేడికొండూరు, ఫిరంగిపురం గ్రామీణం, తాడికొండ, న్యూస్‌టుడే

గత ప్రభుత్వ హయాంలో పంచాయతీ రాజ్ వ్యవస్థ పూర్తిగా నిర్వీర్యమైంది. గ్రామ సచివాలయాల ద్వారా మెరుగైన సేవలందిస్తామని వైకాపా ప్రభుత్వం అప్పట్లో గొప్పలు చెప్పింది. కానీ క్షేత్రస్థాయిలో పరిశీలిస్తే దానికి సంబంధించిన భవనాలను పూర్తి చేయలేకపోయింది.

గదులు ఇరుకుగా ఉండటంతో...

వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామ సచివాలయ వ్యవస్థను తీసుకొచ్చింది. ఇందుకు గాను ఒక్కో దాంట్లో వివిధ శాఖలకు చెందిన సుమారు 10 నుంచి 12 మంది సిబ్బందిని కూడా నియమించింది. జనాభా ఆధారంగా చేసుకుని ప్రతి రెండు వేల మందికి ఒకటి చొప్పున గ్రామ సచివాలయం అందుబాటులో ఉంచింది. మొదట్లో వాటికి సొంత భవనాలు లేకపోవడంతో ఆయా గ్రామ పంచాయతీ కార్యాలయాలను వినియోగించుకున్నారు. దీంతో అక్కడ ఇరుకుగా ఉండటంతో గ్రామ సచివాలయ ఉద్యోగులు ఇబ్బంది పడుతున్నారు. ఈ నేపథ్యంలో కొత్త భవనాలు నిర్మించేందుకు ప్రభుత్వం పూనుకుంది.

మండలం	మంజూరైనవి	పూర్తైనవి	అసంపూర్తి
మేడికొండూరు	13	11	02
తాడికొండ	13	09	04
ఫిరంగిపురం	15	15	-

బిల్లులు సకాలంలో చెల్లించక...

ఒక్కో భవనం కట్టేందుకు రూ.40 లక్షలు దాకా నిధులు కేటాయించారు. ఆయా పనులు గుత్తేదారు సంస్థలకు అప్పగించారు. పనులు కూడా ప్రారంభమయ్యాయి. కాలక్రమేణ ఆయా పనులకు సంబంధించిన బిల్లులు సకాలంలో చెల్లించక పోవడంతో మిగిలిన పని పూర్తి చేయడానికి అడ్డంకిగా మారింది. అప్పటి వైకాపా ప్రభుత్వం డబ్బులు విడుదల చేయక పోవడంతో గుత్తేదారులు పని మధ్యలో ఆపేశారు. దీంతో కొన్ని చోట్ల భవనాల పనులు అసంపూర్తిగా నిలిచాయి. ఫలితంగా సొంత భవనాలు లేకపోవడంతో గ్రామ సచివాలయ ఉద్యోగులకు సమస్యగా మారింది. మరో పక్క అవి ఎండకు, వానకు పాడైపోతున్నాయి. కూటమి ప్రభుత్వం కలగజేసుకుని ఆ భవనాలను అందుబాటులోకి తెచ్చేందుకు చర్యలు తీసుకోవాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.



నులకపేట విద్యుత్తు ఉపకేంద్రం వద్ద ఆందోళన చేస్తున్న సీపీఎం నాయకులు


మంగళగిరి ఘాట్‌రోడ్డులో..


దుగ్గిరాలలో..



పెదనందిపాడులో...

విద్యుత్తు ఛార్జీల పెంపు తగదు

ఫిరంగిపురం గ్రామీణం, మేడికొండూరు, తాడేపల్లి, మంగళగిరి, దుగ్గిరాల, తుళ్లూరు, పెదనందిపాడు, న్యూస్‌టుడే : ట్రూ అప్ పేరిట విద్యుత్తు ఛార్జీలు పెంపుదల యత్నాన్ని ప్రభుత్వం విరమించుకోవాలని కోరుతూ మంగళగిరి, తాడికొండ, ప్రత్తిపాడు నియోజకవర్గాల్లో సీపీఎం నాయకుల ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన వ్యక్తం చేశారు. అనంతరం పలువురు అధికారులకు వినతిపత్రాలు అందించారు.


రాయపూడిలో సీఆర్డీఏ ఎస్ఈకి వినతిపత్రం అందిస్తూ..


మేడికొండూరు: డోకిపర్రులో..

నేడు డయల్ యువర్ డీఎం

పొన్నూరు, న్యూస్‌టుడే: పొన్నూరు ఆర్టీసీ డిపోలో శనివారం ఉదయం 10 గంటలు నుంచి 11 గంటలు వరకు డయల్ యువర్ డీఎం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు డీఎం అజిత కుమారి శుక్రవారం వెల్లడించారు. ప్రయాణికులు సమస్యలు, సలహాలు, సూచనలు అందించాలని కోరారు. ప్రయాణికులు 99592 25267 ఫోన్ నంబరుకు సంప్రదించాలని సూచించారు.

రోజు రోజుకు పెరుగుతున్న అక్రమాలు


రైతులను విచారిస్తున్న అధికారులు

మేడికొండూరు, న్యూస్‌టుడే : మండలంలోని యలవర్తిపాడులో పంట నష్ట పరిహారం పంపిణీ వ్యవహారంలో అక్రమాల సంఖ్య రోజూ రోజుకు పెరుగుతోంది. ఈ నేపథ్యంలో శుక్రవారం మూడో రోజూ విచారణ కొనసాగింది. ఇప్పటికీ మొత్తంగా రూ.10.25 లక్షలు అధికారులు తిరిగి రాబట్టారు. గుంటూరు ఇన్‌ఛార్జి ఏడీఏ తిరుమలాదేవి తెలిపిన వివరాల మేరకు.. యలవర్తిపాడు రెవెన్యూ పరిధిలో కొద్దిరోజుల కిందట కురిసిన వర్షాలకు పంట నష్టం జరిగింది. యలవర్తిపాడు, మేడికొండూరు, సిరిపురం గ్రామాలకు చెందిన 104 మంది రైతులకు గాను 106 హెక్టార్లు పత్తి పంట దెబ్బతిందని అధికారులు జాబితా రూపొందించారు. ఇందుకు గాను ప్రభుత్వం రూ.18 లక్షలకు పైగా పరిహారం కింద రైతుల వ్యక్తిగత బ్యాంకు ఖాతాల్లో సొమ్ము జమ చేసిందన్నారు. ఈ పంపిణీలో అవకతవకలు జరిగాయని ఆరోపణలు రావడంతో కలెక్టర్ ఆదేశాల మేరకు యలవర్తిపాడులో విచారిస్తున్నట్లు ఆమె చెప్పారు. శుక్రవారం సాయంత్రానికి 80 శాతం మేర విచారణ పూర్తి అయిందన్నారు.

● మేడికొండూరుకు చెందిన ఓ వ్యక్తి పత్తి వ్యాపారం చేస్తుంటారు. ఈ క్రమంలో కొందరు రైతుల దగ్గర బ్యాంకు ఖాతా, ఆధార్ నకళ్లు తీసుకున్నాడని తెలిసింది. ఈ నేపథ్యంలో వారిలో కొంతమందికి కౌలు గుర్తింపు కార్డులు మంజూరయ్యాయని తెలిపారు. ఆ కార్డులు ఆధారంగా పంట నష్టపరిహారం సొమ్ము జమ అయిందని చెప్పారు. ఈ విధంగా అక్రమం జరిగిందని తమ విచారణలో తేలిందన్నారు.

● సిరిపురానికి చెందిన ఓ వ్యక్తి యలవర్తిపాడు గ్రామ సచివాలయంలో పని చేస్తున్నారు. ఈ క్రమంలో అతని బంధువులు, పరిచయస్తులు కొందరికి గతంలో కౌలు గుర్తింపు కార్డులు మంజూరయ్యాయని తెలిపారు. వాటి ద్వారా కొందరికి పరిహార సొమ్ము అందిందని చెప్పారు. మరికొంత మంది రైతులతో పాటు వివిధ శాఖల అధికారులను కూడా ఇంకా విచారించాల్సి ఉందన్నారు. జాబితా ఆధారంగా పంట పొలాలను కూడా పరిశీలిస్తామన్నారు. ఆ నివేదికను ఉన్నతాధికారులకు పంపిస్తామని ఏడీఏ విలేకరులతో తెలిపారు.

వృత్తి విద్యా కోర్సులతో ఉపాధి



యాత్రకు బయలుదేరిన విద్యార్థులతో ఉపాధ్యాయులు

గుంటూరు రూరల్, న్యూస్‌టుడే : పది పూర్తైన తర్వాత విద్యార్థులు వృత్తి విద్యా కోర్సుల్లో చేరితే ఉపాధి అవకాశాలు అందిపుచ్చుకోవచ్చని గుజ్జనగుండ్ల పాలిటెక్నిక్ కళాశాల ఫ్యాషన్ టెక్నాలజీ డిపార్ట్‌మెంట్ హెడ్ లోకేష్ అన్నారు. విజ్ఞాన్ యాత్రలో భాగంగా రూరల్ మండలం నల్లపాడు జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు శుక్రవారం ఆ కళాశాలను సందర్శించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జ్ఞాన ప్రసూనాంబ, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పట్టాలపై గుర్తు తెలియని మృతదేహం లభ్యం

తాడేపల్లి, న్యూస్‌టుడే : కృష్ణా కెనాల్ రైల్వేజంక్షన్ సమీపంలో పట్టాలపై గుర్తు తెలియని వ్యక్తి మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నట్లు గుంటూరు జీఆర్పీ పోలీసులు శుక్రవారం తెలిపారు. మృతుని వయసు 30 ఏళ్లు ఉండవచ్చని భావిస్తున్నారు. మృతుని శరీరంపై నీలం రంగు టీ- షర్టు, బ్లూ కలర్ జీన్స్ ఫ్యాంటు ధరించి ఉన్నాడు. అతని చేతిపై ఓమ్ అనే త్రిశూలం ఆకారంలో పచ్చబొట్టు ఉన్నట్లు తెలిపారు. మృతుని ఆచూకీ తెలిసిన వారు గుంటూరు జీఆర్పీ ఎస్సై లక్ష్మీనారాయణ రెడ్డిని సంప్రదించాలని కోరారు.

గుంటూరు బ్రాంచ్ కెనాల్లో..

మేడికొండూరు: గుంటూరు బ్రాంచ్ కెనాల్లో వ్యక్తి మృతదేహం శుక్రవారం లభ్యమైంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. కాలువలో మృతదేహం ఉందని స్థానికులు గుర్తించి సమాచారం ఇచ్చారు. ఆ ప్రాంతాన్ని మేడికొండూరు, ఫిరంగిపురం పోలీసులు, రెవెన్యూ అధికారులు కలిసి పరిశీలించారు. చివరకు సదరు ప్రదేశం మేడికొండూరు పోలీస్ స్టేషన్ పరిధిలోకి వస్తుందని గుర్తించారు. కాలువ గట్టు పక్కన పిచ్చిచెట్లు కొమ్మల మధ్యలో మృతదేహం ఇరుక్కుపోయింది. మృతుడు వయసు 50 ఏళ్లు ఉండవచ్చని భావిస్తున్నారు. మృతుడికి సంబంధించిన వివరాలు తెలియరాలేదు. శనివారం మృతదేహాన్ని బయటకు తీస్తామని పోలీసులు తెలిపారు.

పల్లె పండగ.. పనులు నిండుగా..


పెనుమూలిలో భూమిపూజ చేస్తున్న ఎంపీపీ, సర్పంచి

దుగ్గిరాల, న్యూస్‌టుడే : ప్రస్తుతం గ్రామాల్లో 'పల్లె పండగ' పేరుతో పనుల పండగ జరుగుతుందని ఎంపీపీ షేక్ జబీన్, తెదేపా, జనసేన మండల అధ్యక్షులు శ్రీఅనిత, శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం ఎంపీడీవో శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మంచికలపూడి, కంఠంరాజు కొండూరు, పెనుమూలిలలో సర్పంచులు శ్రీచంద్ర దుర్గాభవాని, ఝాన్సీ, పద్మావతి ఆధ్యక్షతన పంచాయతీ వారోత్సవాలు జరిగాయి. మూడు గ్రామాల్లో రూ.55 లక్షలతో ఐదు పనులు చేసేందుకు భూమి పూజ చేశారు.

మేడికొండూరు, న్యూస్‌టుడే : మేడికొండూరు మండలంలో జరుగనున్న పల్లె పండగ కార్యక్రమానికి తాడికొండ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్ హాజరుకానున్నారు. ఈ సందర్భంగా పలు సీసీ రోడ్ల నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేయనున్నారు. ఇందుకు గాను అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

గుంటూరు రూరల్, న్యూస్‌టుడే : గుంటూరు రూరల్ మండల పరిధిలోని పలు గ్రామాల్లో శనివారం పల్లె పండగ- పంచాయతీ వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో బండి శ్రీనివాసరావు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు.

బియ్యం స్వాధీనం

తుళ్లూరు: మండలంలోని రాయపూడిలో అక్రమంగా నిల్వ చేసిన రేషన్ బియ్యాన్ని తుళ్లూరు హెడ్ కానిస్టేబుల్ సురేష్, హోంగార్డు రామకృష్ణుడు గుర్తించారు. ఈ క్రమంలో వారు అక్కడికి చేరుకోగానే అబ్బురాజుపాలెం గ్రామానికి చెందిన రాజు అనే వ్యక్తి అక్కడి నుంచి పారిపోయాడు. 50 కిలోల బరువున్న 36 బస్తాలను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశారు.

తెనాలి

•తెనాలి •పొన్నూరు

పొంచి ఉన్న ప్రమాదం



పట్టణ పరిధి నిడుబ్రోలు రక్షిత మంచినీటి పథకం వద్ద విద్యుత్తు బాక్సులపై కప్పు లేకపోవడంతో ప్రమాదం పొంచి ఉంది. గాలులకు పట్టా అటు ఇటు కొట్టుకుంటోంది. చిన్నపాటి నిర్లక్ష్యమే ఒక్కోసారి పెద్ద ప్రమాదానికి దారి తీస్తుంది. ప్రమాదం పొంచి ఉన్న అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోలేదు. అధికారులు తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. - న్యూస్‌టుడే, పొన్నూరు

ఎమ్మెల్యేకు జైకొట్టిన మాజీ వీసీ అనుచరులు

ఎ.ఎన్.యు, న్యూస్‌టుడే: పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రకుమార్ తొలిసారిగా గురువారం సాయంత్రం ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయానికి వచ్చారు. ఆయనకు స్వాగతం పలికేందుకు మాజీ వీసీ రాజశేఖర్ అనుచరులు పెద్ద ఎత్తున ఏఎన్‌యూ ప్రధాన ద్వారం వద్దకు వచ్చారు. ఎమ్మెల్యే కారు రాగానే నరేంద్ర నాయకత్వం వర్ధిల్లాలి అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. గత వీసీ హయాంలో అనేక పదవులు అనుభవించిన వాళ్లు, కూటమి ప్రభుత్వం రాగానే తమకు ఎక్కడ ఇబ్బందులు ఎదురవుతాయోనని ముందస్తుగా తెదేపాకు జై కొట్టారు. గత ప్రభుత్వ హయాంలో విశ్వవిద్యాలయంలో జరిగిన అవినీతిపై చర్యలు తీసుకుంటామని విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ శుక్రవారం చెప్పారు. దీంతో తాము ఎప్పుడూ రాజశేఖర్‌కు మద్దతు పలకలేదని సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెట్టారు.

కాలనీలు.. కొరవడిన వసతులు

పొన్నూరు, న్యూస్‌టుడే

వైకాపా పాలనలో ప్రజా సమస్యల పరిష్కారం కాగితాలకే పరిమితమైంది. కొన్ని సమస్యలకు సంబంధించి నిధులు మంజూరు చేశామని నేతలు మాటలకే పరిమితమయ్యారు.

★ పట్టణంలోని బాలాజీనగర్‌లో మట్టి రహదారులు కావడంతో వర్షం కురిసినప్పుడల్లా అడుగుతీసి అడుగు వేయలేని దుస్థితి నెలకొందని స్థానికులు వాపోతున్నారు. గతంలో సిమెంటు రహదారి నిర్మాణ పనులకు నిధులు మంజూరు చేశామని వైకాపా నేతలు ప్రకటించినా పనులు మాత్రం జరగలేదు. కాలువలు లేకపోవడంతో మురుగు కదలకపోవడంతో దుర్వాసన వస్తుందని స్థానికులు వాపోతున్నారు. బాలాజీనగర్, డీవీసీ కాలనీలోని ఖాళీ స్థలాల్లో పిచ్చి మొక్కలు దట్టంగా మొలిచాయి. విషసర్పాలు సంచరిస్తున్నాయని ఫిర్యాదులు చేసినా పట్టించుకోలేదని కాలనీ వాసులు చెబుతున్నారు.

★ పట్టణంలోని 7వ వార్డు డీవీసీ కాలనీలో వైకాపా పాలనలో రూ.10 లక్షలు ఖర్చు చేసి సిమెంటు మురుగు కాలువ నిర్మాణ పనులు చేపట్టారు. కాలనీలోని మురుగు తుంగభద్ర కాలువలోకి వెళ్లేలా ఏర్పాటు చేశారు. కాలువకు డోర్ ఏర్పాటు చేయలేదు. తుంగభద్ర వరద ముప్పు వచ్చినప్పుడు నీరు మురుగు కాలువ ద్వారా డీవీసీ కాలనీలోకి రావడంతో ముంపు బారిన పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి డోర్‌ను ఏర్పాటు చేసి వరద ముప్పు నుంచి కాపాడాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.



డీవీసీ కాలనీలో మురుగు కాలువకు ఏర్పాటు చేయని డోర్



బాలాజీనగర్‌లో అధ్వాన రహదారి

కాలువకు డోర్ ఏర్పాటు చేస్తాం..

దీనిపై పురపాలక సంఘం సహాయ ఇంజినీర్ అపర్ణను న్యూస్‌టుడే వివరణ కోరగా మురుగు కాలువకు డోర్‌ను ఏర్పాటు చేసేలా తగు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

ఆక్రమణలు.. అవస్థలు

తెనాలి (కొత్తపేట), న్యూస్‌టుడే

పట్టణంలోని గాంధీనగర్‌లో సమస్యల తిష్టతో జనం అవస్థలు పడుతున్నారు. ఈ ప్రాంతంలో గత వైకాపా హయాంలో రోడ్లు, కాలువల పనుల టెండర్లు దక్కించుకున్న గుత్తేదారులు వాటిని చేపట్టకపోవడంతో స్థానికులు ఇబ్బంది పడుతున్నారు. కాలువలో మురుగు ముందుకు కదలట్లేదు. దోమకాటుతో అంటువ్యాధులు ప్రబలుతున్నాయి. కవిరాజా పార్కులో పెరిగిన సందర్శకులకు అనుగుణంగా వ్యాయామ, ఆటల పరికరాలు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. సీసీ రోడ్డుకు అడ్డంగా నిర్మించిన తాగునీటి పైపుల పైన వేసిన కాంక్రీటు నాసిరకం పనులతో తొలగిపోయి బయటపడ్డాయి. వీటి పైగా వాహనాల రాకపోకలతో అవి ఛిద్రమై రంధ్రాలు పడి తాగునీరు వృథా అవుతుంది.

★ పట్టణంలోని గాంధీచౌక్, రెవెన్యూ కచేరి చావిడి వద్ద రోడ్డు పైన వాహనాలు పార్కింగ్ చేయడంతో తెనాలి నుంచి ఈపూరు, కొల్లిపరకు నడుపుతున్న బస్సులకు తీవ్ర అసౌకర్యంగా ఉంది. ఇప్పటికే ఇక్కడ అనేక సార్లు ప్రమాదాలు చోటు చేసుకున్నాయి.

★ పాత ప్రభుత్వ ఆసుపత్రి గోడ వెలుపల ఆక్రమణలు తొలగింప చేసి, కార్ల అడ్డుకక వాహనాల పార్కింగ్‌ను అడ్డుకోక రద్దీ నెలకొంది. మున్సిపల్ అధికారులు ఇటీవల శివాజీ చౌక్ వద్ద ఆక్రమణలు తొలగించారు. మళ్లీ వెలిసినా పట్టనట్లు ఉన్నారు.



పట్టణ ఆరోగ్య కేంద్రం సమీపంలో బస్సుల కోసం రోడ్డుపై నిరీక్షణ

★ ఆర్టీసీ ప్రయాణికులు బస్సులు ఎక్కేందుకు పట్టణంలోని పాత ప్రభుత్వ ఆసుపత్రి వద్ద నిర్మించిన బస్‌బే తొలగించారు. ప్రత్యామ్నాయంగా ఏది నిర్మించకపోవడంతో రోడ్డ పైన నిల్చొని ఎక్కే ఇబ్బంది పడుతున్నట్లు వృద్ధులు, దివ్యాంగులు వాపోతున్నారు. ఆర్టీసీ బస్‌స్టేషన్ నుంచి శివాజీచౌక్ వరకు నడుస్తున్న ఆర్టీసీ బస్సును చినరావూరు పార్కు వరకు పరిమితం చేశారు. ఇలా చేయడం వల్ల శివాజీ చౌక్ నుంచి ఆర్టీసీ బస్‌స్టేషన్‌కు అదనంగా ఇచ్చి ఆటోల్లో వెళ్లాల్సి వస్తుందని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేశారు. బస్టాండ్ నుంచి శివాజీ చౌక్ వరకు ఆర్టీసీ బస్సు సర్వీసును పొడిగించి వందలాది మంది ప్రయాణికులకు సురక్షిత ప్రయాణ వసతి కల్పించాలని కోరుతున్నారు.

★ పట్టణ ప్రణాళికా అధికారులు గాంధీనగర్ చుట్టు పక్కల ప్రాంతాల్లో ఆక్రమణలు తొలగించినా మళ్లీ వెలిశాయి. దీనివల్ల వర్షపు నీరు పక్కా కాలువలకేకి పోవడంలేదు. ఈ నీటిలో వాహనాల రాకపోకల వల్ల పాదచారులకు ఇబ్బందిగా మారింది. తహసీల్దారు, రిజిస్ట్రార్ కార్యాలయాలకు వెళ్లే రోడ్లపై వెలిసిన ఆక్రమణలతో అవి కుంచించుకు పోయి జనం ఇబ్బంది పడుతున్నారు. కాళీమాత దేవస్థానం ఏరియాలో వెలసిన అనధికార ఫ్లెక్సీలతో ప్రమాదం పొంచి ఉందని వాహనచోదకులు, పాదచారులు ఆందోళన చెందుతున్నారు.



పశు వైద్యశాల వద్ద రోడ్డుపై నిలిచిన వాన నీరు

వీధి దీపాలు వెలగడం లేదు



గాంధీనగర్ ప్రాంతంలో ప్లాన్ ప్రకారం నిర్మించిన భవనాలతో రోడ్లు కుంచించుకు పోయాయి. అధికారులు చూసీ చూడనట్టు వ్యవహరిస్తున్నారు. కాట్రగడ్డ వారి బజార్‌లో నెల రోజుల నుంచి వీధి దీపాలు వెలగడం లేదు. కవిరాజా పార్కు వద్ద వీధి కుక్కల బెడద ఉంది.

- డి.ప్రసాద్, గాంధీనగర్

సంచార పశు వైద్య సేవలు సద్వినియోగం చేసుకోవాలి

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: రైతులు సంచార పశు వైద్య సేవలను సద్వినియోగం చేసుకునేలా చర్యలు తీసుకోవాలని పశుసంవర్ధక శాఖ జిల్లా సంయుక్త సంచాలకులు నరసింహారావు సూచించారు. తెనాలి మండలం పెదరావూరు కార్యాలయంలో ఆయన పశు వైద్యులు, సిబ్బందితో శుక్రవారం సమావేశం నిర్వహించారు.

ఓటు నమోదు కేంద్రం ప్రారంభం

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: కృష్ణా, గుంటూరు పట్టభద్రుల నియోజకవర్గ ఓటు నమోదు కేంద్రాన్ని శుక్రవారం స్థానిక యూటీఎఫ్ కార్యాలయంలో ప్రారంభించారు. మల్లేశ్వరరావు, గాయాసుద్దొలా, సాంబశివరావు, కేదార్‌నాథ్, కామాక్షి తదితరులు పాల్గొన్నారు.

చిత్రపటానికి క్షీరాభిషేకం

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: స్వర్ణకారులకు ఇచ్చిన హామీని నెరవేర్చిన మంత్రి నారా లోకేశ్ చిత్రపటానికి శుక్రవారం తెనాలి స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో పట్టణంలో క్షీరాభిషేకం చేశారు. స్వర్ణకార పెద్దలు, ప్రతినిధులు పాల్గొన్నారు.

డీఈఈగా శ్రీనివాసులు బాధ్యతల స్వీకరణ

తెనాలి (కొత్తపేట), న్యూస్‌టుడే: తెనాలి పురపాలిక డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీరుగా కె.శ్రీనివాసులు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన బాపట్ల పురపాలిక సంఘం నుంచి బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఇక్కడ పనిచేసిన డీఈఈ గుంటూరు కార్పొరేషన్‌కు బదిలీపై వెళ్లారు.

మునగాకుతో వంటకాలపై అవగాహన

తెనాలి (కొత్తపేట), న్యూస్‌టుడే: మునగాకుతో వంటకాలపై అవగాహన పెంపొందించుకోవాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సౌజన్య సూచించారు. ఆమె శుక్రవారం ఐతానగర్‌లోని అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించిన తల్లుల సమావేశంలో మాట్లాడారు. ఎముకలు దృఢంగా ఉండటానికి దోహదపడుతుందని ఆమె వివరించారు.

20న సంగీత విభావరి

తెనాలి(కొత్తపేట), న్యూస్‌టుడే: ప్రముఖ సినీ కథానాయకుడు నందమూరి బాలకృష్ణ సినీ నట స్వర్ణోత్సవం సందర్భంగా ఈనెల 20వ తేదీ సాయంత్రం 5 గంటలకు తెనాలి రామకృష్ణ కవి కళాక్షేత్రంలో సంగీత విభావరి నిర్వహిస్తున్నట్లు స్వరాలయ వేదిక వ్యవస్థాపకులు సాయి లక్ష్మరాజు ప్రకటనలో తెలిపారు.

డాక్టర్ కొలసాని రాంచంద్ సేవలు ఆదర్శనీయం

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: విద్యార్థులకు ఆధునిక, మార్కెట్‌కు అవసరం అయిన నైపుణ్యాలను అందించే ప్రక్రియలో ఏఎస్ఎన్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కొలసాని రాంచంద్ చూపిన చొరవ, ఉపాధిని అందుకునే విధానంలో యువతకు చేసిన దిశానిర్దేశాలు వేలాది మందికి ఉన్నత జీవితాన్ని దరి చేర్చాయని విద్యావేత్తలు పేర్కొన్నారు. సౌత్, సెంట్రల్ జోన్స్ పరిధిలో ప్రిన్సిపల్ ఎక్సలెన్స్ పురస్కారం అందుకున్న సందర్భంగా డాక్టర్ రాంచంద్‌ను కళాశాలలో శుక్రవారం సాయంత్రం నిర్వహించిన వేడుకలో ఘనంగా సత్కరించారు. గత 36 సంవత్సరాలుగా విద్యావేత్తగా డాక్టర్ కొలసాని రాంచంద్ అందిస్తున్న సేవలు ఆదర్శనీయమని విద్యాసంస్థల ఛైర్మన్, మాజీ ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్, సీనియర్ విద్యావేత్తలు, విశ్రాంత ఆచార్యులు డాక్టర్ గుజ్జర్లమూడి కృపాచారి, హైమావతి, మోహన్ బాబు, గోపాలరావు, ప్రసన్నలక్ష్మి, డాక్టర్ సురేష్ బాబు తదితరులు కొనియాడారు.



రాంచంద్‌ను సత్కరిస్తున్న అన్నాబత్తుని శివకుమార్, విద్యావేత్తలు

గ్రామీణాభివృద్ధికి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యం

పొన్నూరు, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామాల అభివృద్ధికి అధిక ప్రాధాన్యత కల్పించామని ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రకుమార్ పేర్కొన్నారు. మండలంలోని మునిపల్లెలో శుక్రవారం సిమెంటు రహదారికి రూ. 4 లక్షలు, మామిళ్లపల్లిలో సిమెంటు మురుగు కాలువ, రహదారి నిర్మాణ పనులకు రూ.13.50 లక్షలు, బ్రాహ్మణకోడూరులో రూ.5 లక్షల సిమెంటు రహదారి నిర్మాణ పనులకు ఆయన భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు గ్రామాల అభివృద్ధి కుంటుపడిందన్నారు. సమస్యలను పరిష్కరించకుండా ప్రజా సంపదను దోచుకున్నారని విమర్శించారు. రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను అందిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నేతలు వడ్రాణం మార్కండేయబాబు, మాదాల వెంకటేశ్వర్లు, బొర్రు రామారావు, బండ్లమూడి బాబురావు, మొవ్వా వెంకట కృష్ణ పాల్గొన్నారు.



మామిళ్లపల్లి: భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రకుమార్

ప్రేమజంట ఆత్మహత్యపై ఎమ్మెల్యే విచారం

పెదకాకాని, న్యూస్‌టుడే: పెదకాకాని శివారులో రైలు కింద పడి ప్రేమజంట ఆత్మహత్య చేసుకోవటంపై ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రకుమార్ విచారం వ్యక్తం చేశారు. ఆయన ఘటనా స్థలికి చేరుకొని దానబోయిన మహేష్, నంద్రు శైలజ మృతదేహాలను పరిశీలించారు. మహేష్ తండ్రి సాంబశివరావును ఆయన ఓదార్చారు.

నేడు డయల్ యువర్ డీఎం

పొన్నూరు, న్యూస్‌టుడే: పొన్నూరు ఆర్టీసీ డిపోలో శనివారం ఉదయం 10 గంటలు నుంచి 11 గంటలు వరకు డయల్ యువర్ డీఎం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు డీఎం అజిత కుమారి శుక్రవారం వెల్లడించారు. ప్రయాణికులు సమస్యలు, సలహాలు, సూచనలు అందించాలని కోరారు. ప్రయాణికులు 99592 25267 ఫోన్ నంబరుకు సంప్రదించాలని సూచించారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

తెనాలి : 80085 73125 పొన్నూరు : 80085 73144

? నిడుబ్రోలు రైల్వే వంతెన రహదారిపై పడిన గొతులతో రాకపోకలు నిర్వహించడం చాలా ఇబ్బందికరంగా ఉంది.
- ఆరె.రంగనాథ్, నిడుబ్రోలు

✔ రహదారికి మరమ్మతులకు చర్యలు తీసుకుంటాం.
- గోగినేని శ్రీనివాసరావు, సహాయ ఇంజినీర్

? వైష్ణవీనగర్‌లోని మురుగు కాలువలో వ్యర్థాలు పేరుకుపోయాయి. భరించయలేని దుర్వాసన వస్తోంది.
- సీహెచ్. రామ తులసి, వైష్టవీ నగర్

✔ వ్యర్థాలను తొలగింప చేస్తాం - **శ్రీనివాసరావు, ప్రజారోగ్య శాఖాధికారి,** **- న్యూస్‌టుడే, పొన్నూరు**

? పట్టణ 18వ వార్డు సచివాలయంలో ఈడబ్ల్యూఎస్ ధ్రువపత్రం కోసం ఈ నెల 9న దరఖాస్తు చేసుకుంటే ఆన్‌లైన్ చేయలేదు. వీఆర్‌వో లేడంటున్నారు. పోటీ పరీక్షల దరఖాస్తులో ఆ ధ్రువపత్రాన్ని జత చేయాల్సి ఉంది. **- స్థానికులు**

✔ సచివాలయ పర్యవేక్షకులతో మాట్లాడి తగిన చర్యలు తీసుకుంటాం. సమస్యను సత్వరం పరిష్కరిస్తాం.

? పట్టణ మారీసుపేట శివాలయం బజారు, నందులపేట కవి రాజా పార్కు రోడ్డులో కొన్ని వీధి దీపాలు వెలగటం లేదు. రాత్రులు రాకపోకలకు ఇబ్బంది పడుతున్నాం.- **స్థానికులు**

✔సమస్యలను పరిష్కరిస్తాం. (పై ప్రశ్నలకు పురపాలక కమిషనర్ బి.శేషన్న సమాధానాలు ఇచ్చారు) **- న్యూస్‌టుడే, తెనాలి టౌన్**

చూసింది లేదు.. చేసిందీ లేదు

✦ పరిష్కారం అయినట్లు సందేశం



అర్జీదారు చరవాణికి సంక్షిప్త సందేశం

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: ఈ నెల 7వ తేదీన తెనాలిలో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ప్రజా ఫిర్యాదులు, పరిష్కారాల కార్యక్రమాన్ని నిర్వహించారు. అర్జీలను ఆన్‌లైన్ విధానంలో నమోదు చేసి వారికి రశీదులు కూడా ఇచ్చారు. ఈ క్రమంలోనే పట్టణ మారీసుపేటకు చెందిన వ్యక్తి తన ఇంటి ఇంకుడు గుంత వద్దకు మురుగు చేరుతుందని, పలుమార్లు సంబంధిత సిబ్బందికి చెప్పినా పట్టించుకోవటం లేదని అర్జీ ఇవ్వగా.. అధికారులు రశీదు కూడా ఇచ్చారు. ఇప్పటివరకు అర్జీదారు వద్దకు వచ్చి మాట్లాడిన వారు లేరు. కానీ 'మీ సమస్య పరిష్కారం అయింది' అంటూ ఆయన చరవాణికి సంక్షిప్త సందేశాలు మాత్రం ఇచ్చారు. దానితో అవాక్కయిన ఆయన ఇదేంటి సారూ అంటూ తిరిగి అధికారులను సంప్రదించారు. ఈ విషయాన్ని 'న్యూస్‌టుడే' మున్సిపల్ కమిషనర్ బి.శేషన్న దృష్టికి తీసుకురాగా సంబంధిత సిబ్బందితో మాట్లాడి వివరాలు తెలుసుకుంటానన్నారు.

విద్యుత్తు ఛార్జీలు పెంచవద్దని ఆందోళన



తెనాలి: ధర్నా చేస్తున్న నాయకులు



పెదకాకాని సబ్‌స్టేషన్ ఎదుట..

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: విద్యుత్తు ఛార్జీలు పెంచవద్దని సీపీఎం ఆధ్వర్యంలో శుక్రవారం తెనాలి విద్యుత్తు కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈఈ చిరంజీవికి వినతిపత్రం అందించారు. బాబుప్రసాద్, శివసాంబిరెడ్డి, హుస్సేన్‌వలి, సాంబశివరావు, వెంకటసుబ్బయ్య, గోపి, వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

పెదకాకాని, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం విద్యుత్ ఛార్జీల పెంపు ప్రతిపాదనను విరమించుకోవాలని, ప్రజలపై ఆర్థిక భారం మోపితే సహించేది లేదని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు వై.నేతాజీ హెచ్చరించారు. పెదకాకానిలోని సబ్‌స్టేషన్ వద్ద ఎదుట మండల కార్యదర్శి శివాజీ స్థానిక నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆయన నిరసన తెలిపారు.

అమాయకులం.. మాకు ఏమీ తెలియదు

☛ మెప్మా ఉన్నతాధికారులను కలిసిన సస్పెన్షన్ ఉద్యోగులు
☛ రుణాలు చెల్లించడం లేదని బ్యాంకు అధికారుల ఫిర్యాదు

పొన్నూరు, న్యూస్‌టుడే: స్థానిక మెప్మా కార్యాలయంలోని సిటీ మిషన్ మేనేజర్ మేరి జోత్స్న, 8వ వార్డుకు చెందిన వైకాపా మాజీ కౌన్సిలర్ ముకిరి అనీలాకుమారి బినామీ పేర్లతో రుణాలు తీసుకుని చెల్లించడంలేదని 8వ వార్డు ఆర్పీ నిమ్మకాయల సంధ్య అప్పటి జిల్లా మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్ వెంకటేశ్వర్లుకు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేయడంలో అక్రమాల డొంక కదిలింది. విచారణ చేసిన అధికారులు పొన్నూరు మెప్మాలో ఆర్థిక అవకతవకలు జరిగినట్లు నిర్ధారిస్తూ సిటీ మిషన్ మేనేజర్ మేరి జోత్స్న, సీవోలు విప్పడపు ఉషారాణి, పి.జ్యోతిలను రాష్ట్ర మెప్మా మిషన్ డైరెక్టర్ ఎన్.తేజ్‌భరత్ సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే.

దస్త్రాలు చూడకుండా...

ఆర్థిక అక్రమాలకు పాల్పడి సస్పెండ్ ఐన సీవో ఉషారాణి కొంత కాలం కిందట తాడేపల్లిలోని మెప్మా మిషన్ రాష్ట్ర కార్యాలయంలోని డైరెక్టర్‌ను కలిసి ఆర్థిక అవకతవకలకు తనకు ఎటువంటి సంబంధం లేదని, మరలా విచారణ చేయాలని కోరినట్లు సమాచారం. దీనిపై పరిశీలన చేస్తామని డైరెక్టర్ చెప్పడంతో ఆమె వెనుతిరిగారు. అక్రమాలకు పాల్పడి సస్పెండ్ ఐన సిటీ మిషన్ మేనేజర్ మేరి జోత్స్న కూడా డైరెక్టర్‌ను కలిసినట్లు తెలిసింది. మేము అమాయకులం, మాకు ఎటువంటి పాపం తెలియదు, విధి నిర్వహణలో ఒత్తిడి వల్ల దస్త్రాలు పరిశీలించకుండా సంతకాలు చేశానని చెప్పారు. ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని దస్త్రాలు చూడకుండా ఎలా సంతకాలు చేశారు అన్ని సూటిగా అడగడంతో సమాధానం చెప్పలేక పోయారని తెలిసింది. పొన్నూరులోని వివిధ బ్యాంకుల్లో బినామీ పేరుతో తీసుకున్న రూ.47.50 లక్షల రుణాలను వెంటనే చెల్లించాలని సూచించారు. రుణాలు చెల్లించడంలేదని ఇటీవల ఓ బ్యాంకు అధికారుల బృందం మెప్మా రాష్ట్ర ఉన్నతాధికారులను కలిసి ఫిర్యాదు చేసినట్లు సమాచారం. ఇప్పటి వరకు బ్యాంకులకు ఎలాంటి రుణాలు చెల్లించలేదని బ్యాంకు అధికారులు వెల్లడించారు.

✤ దీనిపై పొన్నూరు మెప్మా విభాగం సిటీ మిషన్ మేనేజర్ హనుమాన్ నాయక్‌ను న్యూస్‌టుడే వివరణ కోరగా ఉన్నతాధికారులను బ్యాంకు అధికారులు కలిసి ఫిర్యాదు చేసిన విషయం తనకు తెలియదని చెప్పారు. బ్యాంకు అధికారులకు సహకరించమని మాత్రమే అధికారులు చెప్పారని వెల్లడించారు.

పారిశ్రామిక అవసరాలకు తగ్గట్టు సన్నద్ధం కావాలి



విద్యార్థులతో కోట సుమన్

నంబూరు (పెదకాకాని), న్యూస్‌టుడే: పారిశ్రామిక అవసరాలకు తగ్గట్టుగా విద్యార్థులు సన్నద్ధం కావాలని కోట కన్‌స్ట్రక్షన్ కంపెనీ ప్రతినిధి కోట సుమన్ తెలిపారు. నంబూరు వీవీఐటీ కళాశాలలో శుక్రవారం నుంచి రెండు రోజులపాటు జరిగే ప్రయుక్తి 2కే24 జాతీయ స్థాయి సాంకేతిక సదస్సును ఆయన ప్రారంభించారు. క్లాఫ్ ఆఫ్ మైన్స్, క్రిప్టిక్ క్రిస్ట్, స్ట్రక్చరల్ కనెక్టివిటీ, క్లాఫ్ ఆఫ్ క్యాడ్ అంశాల్లో విద్యార్థులకు పోటీలు నిర్వహించారు. వివిధ కళాశాలల నుంచి 400 మంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోట సుమన్ మాట్లాడుతూ సివిల్ ఇంజినీర్లు నిర్మాణాల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ వినియోగంతో కట్టడాల నాణ్యతను ఏవిధంగా తెలుసుకోవచ్చో చెప్పారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ వై.మల్లికార్జునరెడ్డి పాల్గొన్నారు.

21న పొన్నూరులో అష్టావధానం

పొన్నూరు, చెరుకుపల్లి, న్యూస్‌టుడే: పొన్నూరు శంకర మఠంలో ఈనెల 21న సాయంత్రం 6.30 గంటలకు బ్రాహ్మణ మహాసభ అష్టావధాన కార్యక్రమాన్ని నిర్వహించనుందని సాహితీప్రియులు, తెలుగు భాషాభిమానులు పెద్దసంఖ్యలో హాజరు కావాలని ఏపీ బ్రాహ్మణ సేవా సంఘాల సమాఖ్య జిల్లా నాయకులు రావూరి ఆంజనేయులు, పొన్నపల్లి సత్యనారాయణ తెలిపారు. విశ్రాంత ఆంధ్రోపాధ్యాయుడు, అవధాని నారాయణం బాలసుబ్రహ్మణ్యం నిర్వహించే అష్టావధాన ప్రక్రియకు సంచాలకుడిగా దివి శ్రీనివాసాచార్యులు వ్యవహరిస్తారని తెలిపారు. కార్యక్రమంలో సమాఖ్య రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పులిపాక వెంకట సత్యసాయి వరప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరు కానున్నట్లు తెలిపారు.

వృత్తి విద్యా కోర్సులతో ఉపాధి

గుంటూరు రూరల్, న్యూస్‌టుడే : పది పూర్తైన తర్వాత విద్యార్థులు వృత్తి విద్యా కోర్సుల్లో చేరితే ఉపాధి అవకాశాలు అందిపుచ్చుకోవచ్చని గుజ్జనగుండ్ల పాలిటెక్నిక్ కళాశాల ఫ్యాషన్ టెక్నాలజీ డిపార్ట్‌మెంట్ హెడ్ లోకేష్ అన్నారు. విజ్ఞాన్ యాత్రలో భాగంగా రూరల్ మండలం నల్లపాడు జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు శుక్రవారం ఆ కళాశాలను సందర్శించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జ్ఞాన ప్రసూనాంబ, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బియ్యం స్వాధీనం

తుళ్లూరు: మండలంలోని రాయపూడిలో అక్రమంగా నిల్వ చేసిన రేషన్ బియ్యాన్ని తుళ్లూరు హెడ్ కానిస్టేబుల్ సురేష్, హోంగార్డు రామకృష్ణుడు గుర్తించారు. ఈ క్రమంలో వారు అక్కడికి చేరుకోగానే అబ్బురాజుపాలెం గ్రామానికి చెందిన రాజు అనే వ్యక్తి అక్కడి నుంచి పారిపోయాడు. 50 కిలోల బరువున్న 36 బస్తాలను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశారు.



గుంతలమయం.. ప్రయాణం కష్టం

నారాకోడూరులో గుంటూరు రోడ్డు నుంచి తెనాలి రోడ్డును అనుసంధానం చేస్తూ గతంలో మినీ బైపాస్ నిర్మాణం చేశారు. ఆ రోడ్డు అంతా గుంతలమయంగా మారడంతో ఆ వైపు వాహనాలు వెళ్లడం లేదు. నారాకోడూరు కూడలి వద్ద తరుచూ ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడుతోంది. బైపాస్ రోడ్డును సరిచేసి కొన్ని వాహనాలను అటుగా మళ్లిస్తే కొంతైనా ట్రాఫిక్‌ను నియంత్రించవచ్చు.

– న్యూస్‌టుడే, నారాకోడూరు (చేబ్రోలు)

భార్య కాపురానికి రావడం లేదని భర్త ఆత్మహత్య

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: పట్టణంలోని ఐతానగర్‌కు చెందిన పెయింటర్ రాజేష్ (38)కు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. మద్యానికి బానిసైన అతను కుటుంబాన్ని పట్టించుకోవటం లేదని ఇటీవల భార్య పుట్టింటికి వెళ్లారు. ఆమె కాపురానికి తిరిగి రావడం లేదని మనస్తాపంతో గురువారం అర్ధరాత్రి రాజేష్ పురుగుల మందు తాగారు. తెనాలి ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతూ మృతి చెందారు. రెండో పట్టణ పోలీసులు శుక్రవారం కేసు నమోదు చేశారు.

యువకుడిపై దాడి

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: స్థానిక సుల్తానాబాద్‌లో గురువారం రాత్రి యువకుడు పవన్‌కుమార్‌రెడ్డి ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా.. ఆటోలో వచ్చిన ముగ్గురు యువకులు అతనిపై దాడి చేసి రాయితో కొట్టి గాయపరిచారు. వైద్యశాలలో చికిత్స పొందుతూ బాధితుడు ఇచ్చిన ఫిర్యాదుపై త్రీ టౌన్ పోలీసులు శుక్రవారం కేసు నమోదు చేశారు.

ఫ్లెక్సీల విషయంలో గొడవ

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: ఫ్లెక్సీలు కట్టే విషయంగా కొందరు యువకులు గురువారం రాత్రి షరాఫ్‌బజార్‌లో ఘర్షణ పడగా ఒకరు గాయపడ్డారు. వన్‌టౌన్ పోలీసులు శుక్రవారం కేసు నమోదు చేశారు.

గుర్తు తెలియని మృతదేహం లభ్యం

చేబ్రోలు, న్యూస్‌టుడే: నారాకోడూరు శివారులో నిర్మానుష్య ప్రాంతంలో శుక్రవారం సాయంత్రం గుర్తుతెలియని మహిళ (40) మృతదేహాన్ని గుర్తించినట్లు ఎస్సై వెంకట కృష్ణ తెలిపారు. ఆమె గోపీ రంగు జాకెట్టు, ఆకుపచ్చరంగు చీర ధరించి ఉన్నట్లు చెప్పారు. ఎవరైనా హత్య చేసి తీసుకువచ్చి పడవేశారా? ఆత్మహత్య చేసుకుందా? అన్న కోణంలో విచారిస్తున్నామని ఆయన చెప్పారు.

గుంటూరు తూర్పు

నర్సింగ్ ఎన్నికల్లో పోటాపోటీ

గుంటూరు వైద్యం, న్యూస్‌టుడే: ప్రభుత్వ నర్సుల సంఘం జిల్లా కార్యవర్గ ఎన్నికల్లో భాగంగా పోటీలో ఉన్న అభ్యర్థుల తుది జాబితాను సర్వజనాసుపత్రిలో ఎన్నికల అధికారి ఎం.తులసీబ్రహ్మమ్మ శుక్రవారం వెల్లడించారు. ఒక్కో పోస్టుకు ఇద్దరు చొప్పున తుది పోరులో నిలిచారు. ఆరేళ్ల తర్వాత జరుగుతున్న ఈ ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న రెండు ప్యానల్స్ అభ్యర్థులు పోటాపోటీగా ప్రచారం చేస్తున్నారు. ఉమ్మడి గుంటూరు జిల్లా వ్యాప్తంగా మొత్తం 485 మందికి ఓటు హక్కు ఉంది.



ఎన్టీఆర్ రైతుబజారులో ధరలు నిన్నటివి... (కిలో రూ.ల్లో) టమాట 48, వంగ 24, బెండ 22, పచ్చి మిర్చి 45, కాకర 34, క్యారెట్ 45, క్యాలీఫ్లవర్ 38, క్యాబేజీ 45, బీర 28, దొండ 26, బంగాళదుంప 39, ఉల్లిపాయలు 32, గోరుచిక్కుళ్లు 30, దోస 32, పొట్ల 32, మునగ 8, పెద్ద చిక్కుళ్లు 84, చామదుంప 40, మునగ 8, గోంగూర 10, తోటకూర 15, కొత్తిమీర 25, బీట్‌రూట్ 39, కీర 24, క్యాప్సికం 64, అల్లం 60, ఫ్రెంచి బీన్స్ 94, సొర 16, అరటి 7.

- న్యూస్‌టుడే, పట్నంబజారు

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

94406 38515, 80085 73097

? ఎన్టీఆర్ ఐలాండ్ సెంటర్ నుంచి కొల్లి శారదా హోల్‌సేల్ మార్కెట్‌కు వెళ్లే దారిలో రోడ్డుకు ఇరువైపుల ఆక్రమణల కారణంగా వాహనాల రాకపోకలు స్తంభిస్తున్నాయి.

- పుష్పరాజ్, పొన్నూరురోడ్డు

✔ ట్రాఫిక్ సమస్య లేకుండా తగిన చర్యలు తీసుకుంటాం.

- అశోక్‌కుమార్, తూర్పు విభాగపు ట్రాఫిక్ సీఐ

? బాలాజీనగర్‌లో కొద్ది రోజుల నుంచి శానిటరీ సిబ్బంది కాలువల్ని శుభ్రం చేయకపోవడంతో ఇంళ్లల్లోని వ్యర్థపునీరు బయటకు పంపేందుకు ఇబ్బంది పడుతున్నాం.

- శ్రీను, సుద్దపల్లి డొంకరోడ్డు

✔ సైడు కాలువల్ని శుభ్రపరచేందుకు చర్యలు తీసుకుంటాం.

- ఐజాక్, శానిటరీ ఇన్‌స్పెక్టర్

- న్యూస్‌టుడే, పట్నంబజారు

విద్యుత్తు బాక్స్ ఏర్పాటు

స్పందనకు వందనం

పట్నంబజారు, న్యూస్‌టుడే: పాతబస్టాండు సెంటర్‌లో ప్రమాదకరంగా మారిన విద్యుత్తు బాక్స్ స్థానంలో శుక్రవారం అధికారులు నూతన బాక్స్‌ను ఏర్పాటు చేశారు. ఈనెల 18వ తేదీన 'ఈనాడు'లో ప్రచురితమైన 'పొంచి ఉన్న ముప్పు' కథనానికి అధికారులు స్పందించారు. శుక్రవారం కార్పొరేషన్ ఎలక్ట్రికల్ విభాగపు అధికారులు పాత విద్యుత్తు బాక్స్‌ను తొలగించి కొత్త బాక్స్‌ను ఏర్పాటు చేసి విద్యుత్తు వైర్లను అనుసంధానం చేశారు.

నేటి నుంచి వైద్య పరీక్షలకు ప్రత్యేక రైలు

గుంటూరు రైల్వే, న్యూస్‌టుడే: గుంటూరు రైల్వే డివిజన్ పరిధిలో పనిచేస్తున్న ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులకు వైద్య పరీక్షలు నిర్వహించేందుకు ప్రత్యేక రైలును ఏర్పాటు చేశారు. గతంలో ఎప్పుడూ లేనివిధంగా మండల రైల్వే అధికారి రామకృష్ణ సూచనలతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. డివిజనల్ రైల్వే ఆసుపత్రి వైద్యాధికారుల నేతృత్వంలో వైద్య పరీక్షలు చేసేలా కార్యాచరణ రూపొందించారు. ఈనెల 19 నుంచి నవంబరు 5వ తేదీ వరకు ఈ రైలు నిర్దేశిత మార్గంలో ప్రయాణం చేయనుంది. వ్యాధులను తొలి దశలోనే గుర్తించి చికిత్స అందించేందుకు ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగపడనుందని కార్మికులు భావిస్తున్నారు. నిపుణులైన వైద్యులే ఉద్యోగుల వద్దకు వెళ్లి వైద్య పరీక్షలు చేయనున్నారు. మహిళలకు ప్రత్యేక పరీక్షలు చేసేవిధంగా ఏర్పాట్లు చేశారు.

గర్భిణుల నమోదు నూరుశాతం జరగాల్సిందే

గుంటూరు వైద్యం, న్యూస్‌టుడే: జిల్లాలో గర్భిణుల నమోదు కార్యక్రమం నూరుశాతం జరగాల్సిందేనని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి విజయలక్ష్మి స్పష్టం చేశారు. డీఎంహెచ్‌వో కార్యాలయంలో సూపర్‌వైజర్లతో శుక్రవారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో విజయలక్ష్మి మాట్లాడారు. హైరిస్క్ గర్భిణులను ప్రతి నెలా 9న పీహెచ్‌సీలో వైద్యాధికారి పరీక్షించేవిధంగా చూడాలన్నారు. కాన్పు తేదీ కంటే ముందుగానే గర్భిణి ఆసుపత్రికి సకాలంలో వెళ్లేలా పర్యవేక్షించాలన్నారు. రక్తహీనత ఉన్నవారికి ప్రసవం సమయంలో రక్తం అవసరమయ్యే అవకాశం ఉన్నందున ఆమె బంధువుల్లో రక్తదానం చేసే వారిని ముందస్తుగానే సిద్ధం చేసుకోవాలని సూచించాలన్నారు.

రోడ్డుపై అడ్డంగా ఉంచితే కారుకు సంకెళ్లే..

కొత్త విధానానికి ట్రాఫిక్ పోలీసుల శ్రీకారం

నెహ్రూనగర్ (గుంటూరు), న్యూస్‌టుడే

ఏదైనా పని కోసం పట్టణానికి వెళ్లినప్పుడు చాలా మంది రోడ్లపై ఎక్కడపడితే అక్కడ కారు నిలిపేసి వెళ్తుంటారు. పోలీసులు వచ్చి ఎవరిది అని అడిగి రశీదు ఇచ్చి వెళ్లేవాళ్లు. ఇప్పటి నుంచి అలా పార్కింగ్ చేస్తే కారు ముందుకు అడుగు కూడా కదలదు. ఎందుకంటే పోలీసులు కొత్త విధానాలను అమలులోకి తీసుకువచ్చారు.

● నగరంలో రహదారులపై అడ్డంగా కార్లు పార్కింగ్ చేసి వెళ్లడంతో ట్రాఫిక్ సమస్య ఏర్పడుతోంది. దీని వల్ల ఇతర వాహనాలకు ఇబ్బందిగా మారడం, పలు సందర్భాలలో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. దీనిపై ఎస్పీ సతీష్‌కుమార్ ప్రత్యేక దృష్టి సారించి నగరంలో రద్దీ రోడ్లపై అడ్డంగా పార్కింగ్ చేస్తున్న కార్లకు కొత్తగా తాళాలు వేసే విధానానికి శ్రీకారం చుట్టారు.

ఫొటోలు తీసి.. తాళాలు వేసి

● గుంటూరు పశ్చిమలో అత్యధికంగా వ్యాపార సముదాయాలు వద్ద కూడా ఇదే సమస్య తలెత్తుతోంది. రోడ్డు మార్జిన్ దాటి రహదారిపై నిలిపిన కార్లను పోలీసులు ఫొటోలు తీసి ఆ కారుకు నోటీసులు అంటిస్తారు. ట్రాఫిక్ పోలీసులను సంప్రదించాలని తెలియపరుస్తారు. ఆ కారు చక్రాలకు తాళాలు వేస్తారు. ఆ తర్వాత పోలీసు స్టేషన్‌కు వెళ్లి చలానా కడితే వేసిన తాళాలు తీస్తారు.



రోడ్డుపై పార్కింగ్ చేసి వెళ్లిన కారు చక్రాలకు తాళం ఇలా..

● తూర్పు నియోజకవర్గ పరిధిలో ఆసుపత్రులు అధికంగా ఉన్నప్పటికి వాళ్ల కార్లు పార్కింగ్ చేసుకోవడానికి సెల్లార్లు ఉండకపోవడం సమస్యగా మారింది. కొన్ని ఆసుపత్రులకు సెల్లార్లు ఉన్నప్పటికీ వైద్యుల కార్లు, అంబులెన్స్‌లు నిలుపుతున్నారు. ఇక ఆసుపత్రికి వచ్చే ప్రత్యేక వైద్యులు, రోగుల కార్లు రోడ్లపైనే నిలిపేస్తున్నారు. దీంతో వెనక వచ్చే వాహనాలతోపాటు ఇతర అంబులెన్స్‌లు వెళ్లడానికి ఇబ్బందిగా ఉంటుంది.

రద్దీగా ఉన్న దారుల్లో అమలు చేస్తాం



తూర్పు నియోజకవర్గంలో ఆసుపత్రులు ఉన్న కొత్తపేట మార్గంలో రోడ్లపై కార్లు అడ్డంగా పెట్టడంతో రోగులు, అంబులెన్స్‌లో వచ్చేవాళ్లు ఇబ్బందిపడుతున్నారు. దీంతో తొలి దశలో 25 తాళాలు తెప్పించి వేస్తున్నాం. ఆసుపత్రులకు అనుసంధానమైన రహదారుల్లో ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నాం. మరికొన్ని తాళాలు తెప్పిస్తున్నాం. అవి రాగానే పట్నంబజార్, రైల్వేస్టేషన్ రోడ్డు, కొత్తపేట శివాలయం రోడ్డు ఇతర రద్దీ రహదారుల్లోను అమలు చేస్తాం. **- ఎ.అశోక్‌కుమార్, గుంటూరు తూర్పు ట్రాఫిక్ సీఐ**

రోడ్లపై పార్కింగ్ చేస్తే తాళాలు వేస్తాం



రోడ్లపై ఎక్కడపడితే అక్కడ కారు పార్కింగ్ చేసి వెళ్లిపోవడంతో ట్రాఫిక్ జామ్, రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇకమీదట అలా చేస్తే తాళాలు వేస్తాం. ఇప్పటికే శంకర్‌విలాస్ కూడలి, కొరిటెపాడు కూడలి, లక్ష్మీపురం మార్గాలలో తాళాలు వేయడం ప్రారంభించాం. ఇతర మార్గాలలోను అమలు చేస్తాం.

- సింగయ్య, గుంటూరు పశ్చిమ ట్రాఫిక్ సీఐ

ఆక్రమణల తొలగింపు

ఈనాడు కథనానికి స్పందన

నగరపాలక సంస్థ (గుంటూరు), న్యూస్‌టుడే: నగరంలో రహదార్ల ఆక్రమణలు, డ్రెయిన్లపై పూడికతీసేందుకు కూడా వీలులేకుండా ఏర్పాటు చేసిన దుకాణాలుకు శుక్రవారం ఈనాడులో 'ఆక్రమణలు ఇలా.. రాకపోకలు ఎలా..?' శీర్షికన వచ్చిన కథనానికి కమిషనర్ పి.శ్రీనివాసులు స్పందించారు. ప్రభుత్వ ఆసుపత్రిరోడ్డు, రైలుపేట ప్రాంతాల్లో ఆక్రమణలు తొలగించేందుకు చర్యలు చేపట్టారు. ఏసీపీ మల్లికార్జున ఆధ్వర్యంలో పట్టణ ప్రణాళిక అక్రమ ఆక్రమణల నిర్మూలన దళం సిబ్బందితో రహదారిపై ఆక్రమణలు ఆక్రమించి ట్రాఫిక్‌కు అడ్డుగా ఉంటున్న దుకాణాలు, తోపుడుబండ్లను తొలగించారు. డ్రెయిన్ల వెనుకవైపు మాత్రమే వ్యాపారాలు, దుకాణాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు.



రైలుపేట వద్ద రహదారి మార్జిన్‌లో దుకాణాన్ని తొలగిస్తున్న ప్రణాళిక విభాగం సిబ్బంది

సందడిగా చదరంగం పోటీలు

నగరపాలక సంస్థ(గుంటూరు), న్యూస్‌టుడే: స్కూల్ గేమ్స్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి గుంటూరు జిల్లా ఆధ్వర్యంలో శుక్రవారం చౌత్రా ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో అండర్ 14, 17 బాల, బాలికల చదరంగం పోటీలు నిర్వహించారు. జిల్లాలోని 17 నియోజకవర్గాల నుంచి 30 మంది విద్యార్థులు పోటీల్లో పాల్గొన్నారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన పి.వెంకటేశ్వరరావు పోటీలు ప్రారంభించి మాట్లాడుతూ.. విద్యార్థులు క్రీడల్లో ఆసక్తి పెంచుకుని ఉత్సాహంగా పాల్గొనాలన్నారు. కన్నా మాస్టారు మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరు ఏదొక క్రీడ ఎంచుకుని ఆడుతూ ఆనందం పొందవచ్చన్నారు. ఆర్‌పీ షేక్ మహబూబ్ బాషా, పాఠశాలల హెచ్‌ఎం మహమ్మద్ ఖాసిం, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి రవికుమార్, వ్యాయామ ఉపాధ్యాయులు సామ్రాజ్యం, రవిశేఖర్, చెస్ అర్బిటర్ ఎం.గోపినాథ్ తదితరులు పాల్గొన్నారు.



చెస్ పోటీలను ప్రారంభిస్తున్న ఉపవిద్యాశాఖ అధికారి వెంకటేశ్వరరావు తదితరులు



నినాదాలు చేస్తున్న నాయకులు ముత్యాలరావు, చిష్టి, ఖాసిం, నికల్సన్, వలి, కళ్యాణి

విద్యుత్తు ఛార్జీల పెంపు ప్రతిపాదనకు నిరసన

నెహ్రూనగర్, న్యూస్‌టుడే: సీపీఎం ఆధ్వర్యంలో శుక్రవారం నగరంలోని విద్యుత్తుశాఖ కార్యాలయాల వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. నాయకులు ముత్యాలరావు, శ్రీనివాసరావులు మాట్లాడుతూ సర్దుబాటు ఛార్జీల పేరుతో మరోసారి విద్యుత్తు ఛార్జీలు పెంచే ప్రతిపాదన విరమించుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం ఆ శాఖ ఏఈ కార్యాలయాల్లో వినతిపత్రాలు అందించారు. నాయకులు చిష్టి, ఖాసిం, నికల్సన్, వలి, కళ్యాణి, అజయ్‌కుమార్, మస్తాన్, కృష్ణకుమారి పాల్గొన్నారు.

నిరుపయోగ కార్మికశాఖ స్థలంలో ప్రభుత్వాసుపత్రి

ఎన్టీఆర్ సర్కిల్, న్యూస్‌టుడే: దశాబ్దాలుగా నిరుపయోగంగా ఉన్న కార్మిక శాఖ స్థలంలో ప్రభుత్వాసుపత్రిలోని కొన్ని విభాగాలు ఏర్పాటు చేస్తున్నట్లు గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మహమ్మద్ నసీర్ తెలిపారు. కాకుమానువారితోటలోని 13.58 ఎకరాల కార్మికశాఖ స్థలాన్ని ఆయన శుక్రవారం పరిశీలించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కొన్ని సంవత్సరాలుగా నిరుపయోగంగా ఉన్న కార్మికశాఖ స్థలాన్ని వివిధ అభివృద్ధి పనులకు ఉపయోగించాలన్న ప్రజల కల నెరవేరబోతుందన్నారు. 6.15 ఎకరాల స్థలాన్ని ప్రభుత్వాసుపత్రికి కేటాయించారు. పది రోజుల్లో రూ.90 లక్షల వ్యయంతో ప్రహరీ నిర్మిస్తామన్నారు. కార్పొరేటర్ ఎం.భారతి, మాజీ కార్పొరేటర్ జి.ప్రభాకర్, తెదేపా నాయకులు ఎం.నరసింహారావు, రమేష్, ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.



స్థానికులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మహమ్మద్ నసీర్

రజకుల సభ జయప్రదం చేయండి

నెహ్రూనగర్, న్యూస్‌టుడే: బీఆర్ స్టేడియం వద్ద గంగానమ్మ కమ్యూనిటీ హాలువద్ద శనివారం నిర్వహిస్తున్న రజకుల బహిరంగ సభను జయప్రదం చేయాలని రజకజనసేవాసంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జూపూడి శ్రీనివాసరావు కోరారు. సంఘం కార్యాలయంలో శుక్రవారం విలేకరుల సమావేశం నిర్వహించి గోడప్రతులు ఆవిష్కరించారు. ఉపాధ్యక్షులు ఉమామహేశ్వరరావు, నగర కార్యదర్శి శ్రీనివాసరావు, సాంబయ్య, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న కార్యదర్శి శ్రీనివాసరావు, పక్కన తదితరులు

వెలుగు లేదు... తాగునీరు రాదు

నెహ్రూనగర్, న్యూస్‌టుడే

అరుంధతినగర్‌లో తాగునీరు సమృద్ధిగా లభించక ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు వాపోతున్నారు. గతంలో మంచినీళ్లు దార బాగా వచ్చేదని కొన్నాళ్లుగా నీరు సరిగా రావడం లేదని వాపోతున్నారు. కొద్ది నెలల కిందట తాగునీరు కలుషితమై శారదాకాలనీ, శ్రీనగర్ ప్రాంతాల్లో అతిసారం లక్షణాలతో పలువురు మృత్యువాతపడ్డారు. మరికొందరు అనారోగ్యం పాలయ్యారు. దీంతో తాగునీటి పైపులు మురుగునీటిలో లేకుండా చూడాలని జీఎంసీ అధికారులు ఆదేశించనా ఇంకా అనేకచోట్ల కాలువల్లోనే ఉండడంతో స్థానికులు ఆందోళన చెందుతున్నారు. అరుంధతినగర్ ప్రాంతాల్లో రాత్రివేళల్లో పోలీసు గస్తీ లేకపోవడంతో గంజాయి రాయుళ్లు రెచ్చిపోతున్నారని, దీంతో బయటకు రావాలంటే ఆడవాళ్లు హడలిపోతున్నారని వాపోతున్నారు. ఏడు నెలల కిందట అరుంధతినగర్ 3వ వీధిలో కొత్తగా విద్యుత్తు స్తంభాలు ఏర్పాటు చేశారు. వీధి దీపాలు అమర్చలేదని వాపోతున్నారు. ఇళ్ల మధ్యలోని ఖాళీ స్థలాల్లో పిచ్చిమొక్కలు పెరగడంతో దోమలు బెడదతో అవస్థలు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చెత్తడబ్బాలు ఏర్పాటు చేయకపోవడంతో రోడ్లపై వ్యర్థాలు వేయడంతో దుర్వాసనలు భరించలేకపోతున్నామని వాపోతున్నారు. అధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలని కోరుతున్నారు.



మురుగు కాలువలో తాగునీటి పైపులు



అలంకారప్రాయంగా విద్యుత్తు స్తంభం



ఖాళీ స్థలంలో ఏపుగా పెరిగిన పిచ్చిమొక్కలు

రాత్రిపూట ఇబ్బందిగా ఉంది



కొత్తగా కరెంట్ స్తంభాలకు వీధి దీపాలు లేకపోవడంతో బయటకు రావాలంటే ఆడవాళ్లకు ఇబ్బందిగా ఉంది. రాత్రి పూట ఏడు నెలలుగా ఇబ్బందిపడుతున్నాం. మా ప్రాంతంలో మద్యం, గంజాయి తాగినవాళ్లు తిరుగుతున్నారు. వీధి దీపాలు ఏర్పాటు చేస్తే బాగుంటుంది.

– కృష్ణకుమారి

అవస్థలు పడుతున్నాం



మా ప్రాంతంలో తాగునీరు సరిగా రాకపోవడంతో చాలా మంది ఇబ్బందిపడుతున్నారు. మున్సిపాలిటీ వాళ్ల పైపుల ద్వారా నీరు సన్నగారావడంతో ఇళ్లల్లోకి నీరు ఎక్కడంలేదు. దీంతో తెల్లవారుజాము 3 గంటలకు నిద్రలేచి పట్టుకోవాల్సి వస్తుంది. తాగునీటి సమస్య పరిష్కరించండి. –యోగయ్య

పేదలకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలి

పట్టాభిపురం, న్యూస్‌టుడే: 'ఎన్నికలకు ముందు పేదలకు ఇళ్ల పట్టాలు ఇస్తామని వాగ్దానం ఇచ్చాం. అది నెరవేర్చాలి'.. అని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మహమ్మద్ నసీర్ పేర్కొన్నారు. తెదేపా కేంద్ర కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి, తెదేపా అధినేత చంద్రబాబునాయుడు మాట్లాడుతూ 1995లో తాను ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో నూతన ఒరవడి సృష్టించామన్నారు. నాటి పాలనలో ఎన్నో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చామన్నారు. అప్పుడు ఎమ్మెల్యేలుగా ఉన్న వారికి తెలుసు అంటూ.. ఎవరెవరు ఉన్నారని ప్రశ్నించగా.. గుంటూరు జిల్లా నుంచి యరపతినేని శ్రీనివాసరావు, ధూళిపాళ్ల నరేంద్రకుమార్ తామున్నామని బదులిచ్చారు. అప్పట్లో ప్రజలకు ఎన్నో మంచి పనులు చేశామని గుర్తు చేశారు. నసీర్ మాటలకు బదులిస్తూ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలన్నింటినీ నెరవేరుస్తామని చంద్రబాబు చెప్పారు. మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ కార్యకర్తలకు న్యాయం చేయాలని కోరారు. పేద కార్యకర్తల పిల్లల్ని ఎన్టీఆర్ ట్రస్ట్ స్కూల్‌లో చదివిస్తున్నామన్నారు. అక్కడ అందరికీ స్థానం దొరకడం లేదని, దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రయివేటు పాఠశాలల్లో అవకాశం కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. మాజీ మంత్రి నక్కా ఆనందబాబు పల్లె పండగ కార్యక్రమానికి ప్రజల నుంచి అనూహ్య స్పందన లభిస్తుందన్నారు. అధికారంలోకి వచ్చిన అనతికాలంలోనే వాగ్దానాలు నెరవేర్చినందున 'ఇది మంచి ప్రభుత్వం' అని ప్రజల నోళ్లలో నానుతుందని తెలియజేశారు. వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు మాట్లాడారు.

మద్యం దుకాణాలు వద్దని ఆందోళన

పట్నంబజారు, న్యూస్‌టుడే: పాతగుంటూరు మణిహోటల్ సెంటర్‌లో మద్యం దుకాణాలు ఏర్పాటు చేయరాదని శుక్రవారం స్థానికులు ధర్నా చేపట్టారు. ఈ ప్రాంతంలో కొత్తగా మూడు మద్యం దుకాణాలు మంజూరవ్వగా నిర్వాహకులు వాటిని ఏర్పాటు చేసేందుకు సిద్ధమయ్యారు. దేవాలయాలు, మసీదులు, చర్చిలు అధికంగా ఉన్న ఈ ప్రాంతంలో మద్యం దుకాణాలు ఏర్పాటు చేయడం సరైన విధానం కాదని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రధాన రహదారుల్లో మద్యం షాపులు ఏర్పాటు చేయడం వల్ల మందుబాబులు మద్యం సేవించి రోడ్లపై చేరడంతో భక్తులు ఇబ్బందులు పడుతున్నారని స్థానికులు తెలిపారు. ఇప్పటికే మద్యం షాపుల్ని నిలుపుదల చేయాలని కోరుతూ ఎక్సైజ్‌శాఖ, పోలీసు ఉన్నతాధికారులకు వినతిపత్రాలు అందజేశామని ఆ ప్రాంతవాసులు తెలిపారు. యం.రమాదేవి, పద్మావతి, జాన్‌బీ, షేక్ సైదా, నాగేశ్వరరావు, జానీ భాషా తదితరులు పాల్గొన్నారు.



మణిహోటల్ సెంటర్‌లో మద్యం షాపు వద్ద ధర్నా చేస్తున్న మహిళలు

భగవద్గీతపై ముగిసిన ప్రవచనాలు

గుంటూరు సాంస్కృతికం, న్యూస్‌టుడే: బృందావన్ గార్డెన్స్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలోని పద్మావతి కల్యాణ వేదికపై బండ్లమూడి విజయలక్ష్మి సౌజన్యంతో అయిదు రోజుల పాటు నిర్వహించిన ప్రవచనాలు శుక్రవారం రాత్రితో ముగిశాయి. భగవద్గీత దశమ అధ్యాయంలోని అంశాల గురించి ప్రవచనాలు చెప్పారు. తొలుత ఆలయ పాలకమండలి అధ్యక్షుడు సీహెచ్.మస్తానయ్య, సహాయ కార్యదర్శి ఊటుకూరి నాగేశ్వరరావు జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు.



మాట్లాడుతున్న సువీరానంద స్వామి

సజ్జల వ్యాఖ్యలు సిగ్గుచేటు: కనపర్తి

పట్టాభిపురం, న్యూస్‌టుడే: పోలీసుల విచారణలో సజ్జల రామకృష్ణారెడ్డి వ్యాఖ్యలు సిగ్గుచేటని తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కనపర్తి శ్రీనివాసరావు విమర్శించారు. జిల్లా పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు. 'ముఖ్యమంత్రి చంద్రబాబుపై నోరు పారేసుకున్న వైకాపా నేతలు విజయసాయిరెడ్డి, కొడాలి నాని, ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి, అంబటి రాంబాబు, వల్లభనేని వంశీ, రోజా, పేర్ని నాని, జోగి రమేష్ తదితరుల్ని మాకు కూడా వందసార్లు చెప్పుతో కొట్టాలనిపించింది. తెదేపా కేంద్ర కార్యాలయంపై దాడి చేయడం సబబేనని, పట్టాభి చేసిన విమర్శలకు ఆయన్ని తన్నాలనిపించిందని సజ్జల మాట్లాడటం దారుణం. చంద్రబాబు కనుసైగ చేస్తే వైకాపా కేంద్ర కార్యాలయాన్ని అయిదు నిమిషాల్లో నేలమట్టం చేస్తాం. రౌడీషీటర్ అనిల్‌కుమార్ చేసిన నేరం, ప్రతి మాట వెనుక సజ్జల, సాయిరెడ్డి హస్తం ఉంది. ఆయనకు గన్‌మెన్లను ఇచ్చిందెవరు.. ఇప్పించిందెవరో హోం శాఖ విచారణ జరిపించాలి. చంద్రబాబు, లోకేశ్, పవన్ కల్యాణ్‌లను తిట్టేందుకు జగన్ ఆదేశాల మేరకు ఆకురౌడీ అనిల్‌కుమార్‌కు సజ్జల రూ.లక్షలు ముట్టజెప్పారు. ఐపీఎస్ అధికారుల్ని అడ్డుపెట్టుకుని వైకాపా నేతలు చేసిన నేరాలు, ఘోరాలకు కక్ష తీర్చుకోవాలనుకుంటే జైళ్లు, ఆసుపత్రులు సరిపోవు'.. అని పేర్కొన్నారు.

మానవ హక్కుల పరిరక్షణకు కృషి



మాట్లాడుతున్న ప్రసన్నకుమార్

పట్టాభిపురం, న్యూస్‌టుడే: మానవ హక్కుల పరిరక్షణ సామాజిక బాధ్యతగా భావించాలని హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఛైర్మన్ ప్రసన్నకుమార్ సూచించారు. బ్రాడీపేటలోని ఓ హోటల్‌లో హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సమావేశం శుక్రవారం నిర్వహించారు. ప్రసన్నకుమార్ మాట్లాడుతూ మానవ హక్కుల పరిరక్షణకు అందరూ పాటుపడాలన్నారు. హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ సౌత్ ఇండియా ఛైర్మన్‌గా నియమితులైన తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కసుకుర్తి హనుమంతురావు మాట్లాడుతూ వైకాపా హయాంలో మానవ హక్కులు హరించుకుపోయాయన్నారు. గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాల నివారణకు ప్రభుత్వ సహకారంతో కృషి చేస్తామన్నారు. కౌన్సిల్ జాతీయ మహిళా విభాగం ఛైర్‌పర్సన్ వాసిరెడ్డి ప్రసన్న రాధిక మాట్లాడుతూ మత్తు పదార్థాలను నియంత్రించలేకపోవడంతో మహిళలపై దాడులు అధికమయ్యాయన్నారు. దాడులు జరిగిన తర్వాత బాధపడే కంటే అరికట్టేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో తెదేపా నగర అధ్యక్షుడు డేగల ప్రభాకర్, రాష్ట్ర పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి మద్దిరాల మ్యాని, డ్రగ్స్, క్రైమ్ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు శివరామకృష్ణారావు పాల్గొన్నారు.

ప్రాంగణం.. జలమయం

గుంటూరు నగరం, న్యూస్‌టుడే: కలెక్టరేట్ పక్కనే ఉన్న జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయం, జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయాలకు వచ్చే ప్రజలు ఇక్కడ నెలకొన్న అపరిశుభ్ర వాతావరణంతో ఇబ్బందులు పడుతున్నారు. జిల్లా స్థాయి అధికారులు ఉండే కార్యాలయాల ప్రాంగణం చిన్నపాటి వర్షం పడినా చెరువులా మారుతుంది. ఇక్కడకు వచ్చే ప్రజలతో పాటు ఉద్యోగులు, స్టాంప్ రైటర్స్, వెండర్స్ తదితరులు అవస్థలు పడుతున్నారు. ఉన్నతాధికారులు దృష్టి సారించి ప్రాంగణం పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



సమకాలీన రాజకీయ పరిణామాలపై 21న సభ

నెహ్రూనగర్, న్యూస్‌టుడే: లెనిన్ శతజయంతి సందర్భంగా ఈ నెల 21న సమకాలీన రాజకీయ పరిణామాలపై స్థానిక వెంకటేశ్వర విజ్ఞానమందిరంలో జరిగే సభను జయప్రదం చేయాలని ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు, సీపీఎం జిల్లా కార్యదర్శి పాశం రామారావు పిలుపునిచ్చారు. బ్రాడీపేటలోని సీపీఎం కార్యాలయంలో శుక్రవారం సభ ప్రచార గోడప్రతులు ఆవిష్కరించారు. నాయకులు అప్పారావు, చిష్టి, కృష్ణకాంత్, కిరణ్ పాల్గొన్నారు.

రైలుపట్టాలపై యువకుడి మృతదేహం

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: రైలుపట్టాలపై ఓ యువకుడి మృతదేహం పడి ఉన్న ఘటనపై శుక్రవారం గుంటూరు జీఆర్పీ పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. తాడేపల్లి పరిధిలోని రైల్వే బ్రిడ్జి సమీపంలో ఓ యువకుడు మృతి చెంది ఉన్నాడనే సమాచారంతో సీఐ అంజిబాబు తమ సిబ్బందితో వెళ్లి పరిశీలించారు. ప్రమాదవశాత్తు ఆ యువకుడు రైలును ఢీకొట్టడంతో మృతిచెంది ఉంటాడని ప్రాథమిక దర్యాప్తులో తేలిందని సీఐ తెలిపారు. ఆ యువకుడికి 30 సంవత్సరాలు ఉండవచ్చని అతని పేరు, ఇతర వివరాలు తెలియలేదన్నారు. అతని చేతిపై ఓం, త్రిశూలం ఆకారంలో పచ్చబొట్టు ఉన్నట్లు తెలిపారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. మృతుని గురించి తెలిసినవాళ్లు గుంటూరులోని జీఆర్పీ పోలీసులను సంప్రదించాలన్నారు.

గుంటూరు పశ్చిమ

పోటీలతో ప్రతిభ వెలుగులోకి


వ్యాసరచన పోటీలో పాల్గొన్న విద్యార్థులు


విజేతలను అభినందిస్తున్న ప్రిన్సిపల్ రాంబాబు, ఉపాధ్యాయులు

'ఈనాడు' ఆధ్వర్యంలో ఎస్వీవో కాలనీలోని సుమేధ హైస్కూల్లో ప్రతిభా పాటవ పోటీలు శుక్రవారం నిర్వహించారు. అంతర్జాలం వినియోగంతో లాభనష్టాలు, విద్యార్థులపై సోషల్ మీడియా ప్రభావం అంశాలపై వ్యాసరచన పోటీలు నిర్వహించగా 8, 9, 10 తరగతుల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈసందర్భంగా డైరెక్టర్ మున్నంగి చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల్లో అంతర్లీనంగా దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు 'ఈనాడు' చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. విజేతలుగా నిలిచిన రాగి ఐశ్వర్య (ప్రథమ-పదో తరగతి), వై.అమృత (ద్వితీయ-తొమ్మిదో తరగతి), షేక్ రహ సుఫియాన్ హసీమ్ (తృతీయ-ఎనిమిదో తరగతి)లకు చంద్రశేఖర్‌రెడ్డితో పాటు ప్రిన్సిపల్ రాంబాబు, ఉపాధ్యాయులు.. బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు.

-న్యూస్‌టుడే, ఏటీ అగ్రహారం

దుర్గగుడి నిత్యాన్నదాన పథకానికి విరాళం


దాతకు అమ్మవారి చిత్రపటం ఇస్తున్న సూపరింటెండెంట్ సత్యనారాయణ

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: శ్రీదుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం నిత్యాన్నదాన పథకానికి గుంటూరు మల్లికార్జునపురం కాలనీకి చెందిన ఇ. సునీల్ కుమార్ రూ.1,11,111 విరాళాన్ని శుక్రవారం అందజేశారు. దాత కుటుంబానికి దేవస్థానం సిబ్బంది ఆలయ మర్యాదలతో అమ్మవారి దర్శనం చేయించారు. దేవస్థానం సూపరింటెండెంట్ సత్యనారాయణ వారికి విరాళం రసీదుతోపాటు అమ్మవారి చిత్రపటం, శేషవస్త్రాలు, ప్రసాదాలు అందజేశారు.

నేటి నుంచి వైద్య పరీక్షలకు ప్రత్యేక రైలు

గుంటూరు రైల్వే, న్యూస్‌టుడే: గుంటూరు రైల్వే డివిజన్ పరిధిలో పనిచేస్తున్న ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులకు వైద్య పరీక్షలు నిర్వహించేందుకు ప్రత్యేక రైలును ఏర్పాటు చేశారు. గతంలో ఎప్పుడూ లేనివిధంగా మండల రైల్వే అధికారి రామకృష్ణ సూచనలతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. డివిజనల్ రైల్వే ఆసుపత్రి వైద్యాధికారుల నేతృత్వంలో వైద్య పరీక్షలు చేసేలా కార్యాచరణ రూపొందించారు. ఈనెల 19 నుంచి నవంబరు 5వ తేదీ వరకు ఈ రైలు నిర్దేశిత మార్గంలో ప్రయాణం చేయనుంది. వ్యాధులను తొలి దశలోనే గుర్తించి చికిత్స అందించేందుకు ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగపడనుందని కార్మికులు భావిస్తున్నారు. నిపుణులైన వైద్యులే ఉద్యోగుల వద్దకు వెళ్లి వైద్య పరీక్షలు చేయనున్నారు. మహిళలకు ప్రత్యేక పరీక్షలు చేసే విధంగా ఏర్పాట్లు చేశారు.

పేదలకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలి

పట్టాభిపురం, న్యూస్‌టుడే: 'ఎన్నికలకు ముందు పేదలకు ఇళ్ల పట్టాలు ఇస్తామని వాగ్దానం ఇచ్చాం. అది నెరవేర్చాలి'.. అని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ పేర్కొన్నారు. తెదేపా కేంద్ర కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి, తెదేపా అధినేత చంద్రబాబునాయుడు మాట్లాడుతూ 1995లో తాను ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో నూతన ఒరవడి సృష్టించామన్నారు. నాటి పాలనలో ఎన్నో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చామన్నారు. అప్పుడు ఎమ్మెల్యేలుగా ఉన్న వారికి తెలుసు అంటూ.. ఎవరెవరు ఉన్నారని ప్రశ్నించగా.. గుంటూరు జిల్లా నుంచి యరపతినేని శ్రీనివాసరావు, ధూళిపాళ్ల నరేంద్రకుమార్ తామున్నామని బదులిచ్చారు. అప్పట్లో ప్రజలకు ఎన్నో మంచి పనులు చేశామని గుర్తు చేశారు. నసీర్ మాటలకు బదులిస్తూ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలన్నింటినీ నెరవేరుస్తామని చంద్రబాబు చెప్పారు. మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ కార్యకర్తలకు న్యాయం చేయాలని కోరారు. పేద కార్యకర్తల పిల్లల్ని ఎన్టీఆర్ ట్రస్ట్ స్కూల్‌లో చదివిస్తున్నామన్నారు. అక్కడ అందరికీ స్థానం దొరకడం లేదని, ప్రయివేటు పాఠశాలల్లో అవకాశం కల్పించాలని కోరారు. మాజీ మంత్రి నక్కా ఆనందబాబు పల్లె పండగ కార్యక్రమానికి ప్రజల నుంచి అనూహ్య స్పందన లభిస్తుందన్నారు. అధికారంలోకి వచ్చిన అనతికాలంలోనే వాగ్దానాలు నెరవేర్చినందున 'ఇది మంచి ప్రభుత్వం' అని ప్రజల నోళ్లలో నానుతుందని తెలియజేశారు. వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు మాట్లాడారు.

రోడ్డుపై అడ్డంగా ఉంచితే కారుకు సంకెళ్లే..

కొత్త విధానానికి ట్రాఫిక్ పోలీసుల శ్రీకారం

నెహ్రూనగర్ (గుంటూరు), న్యూస్‌టుడే

ఏదైనా పని కోసం పట్టణానికి వెళ్లినప్పుడు చాలా మంది రోడ్లపై ఎక్కడపడితే అక్కడ కారు నిలిపేసి వెళ్తుంటారు. పోలీసులు వచ్చి ఎవరిది అని అడిగి రశీదు ఇచ్చి వెళ్లేవాళ్లు. ఇప్పటి నుంచి అలా పార్కింగ్ చేస్తే కారు ముందుకు అడుగు కూడా కదలదు. ఎందుకంటే పోలీసులు కొత్త విధానాలను అమలులోకి తీసుకువచ్చారు.


రోడ్డుపై పార్కింగ్ చేసి వెళ్లిన కారు చక్రాలకు తాళం ఇలా..

- నగరంలో రహదారులపై అడ్డంగా కార్లు పార్కింగ్ చేసి వెళ్లడంతో ట్రాఫిక్ సమస్య ఏర్పడుతోంది. దీని వల్ల ఇతర వాహనాలకు ఇబ్బందిగా మారడం, పలు సందర్భాలలో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. దీనిపై ఎస్పీ సతీష్‌కుమార్ ప్రత్యేక దృష్టి సారించి నగరంలో రద్దీ రోడ్లపై అడ్డంగా పార్కింగ్ చేస్తున్న కార్లకు కొత్తగా తాళాలు వేసే విధానానికి శ్రీకారం చుట్టారు.

ఫొటోలు తీసి.. తాళాలు వేసి

- గుంటూరు పశ్చిమలో అత్యధికంగా వ్యాపార సముదాయాలు వద్ద కూడా ఇదే సమస్య తలెత్తుతోంది. రోడ్డు మార్జిన్ దాటి రహదారిపై నిలిపిన కార్లను పోలీసులు ఫొటోలు తీసి ఆ కారుకు నోటీసులు అంటిస్తారు. ట్రాఫిక్ పోలీసులను సంప్రదించాలని తెలియపరుస్తారు. ఆ కారు చక్రాలకు తాళాలు వేస్తారు. ఆ తర్వాత పోలీసు స్టేషన్‌కు వెళ్లి చలానా కడితే వేసిన తాళాలు తీస్తారు.
- తూర్పు నియోజకవర్గ పరిధిలో ఆసుపత్రులు అధికంగా ఉన్నప్పటికి వాళ్ల కార్లు పార్కింగ్ చేసుకోవడానికి సెల్లార్లు ఉండకపోవడం సమస్యగా మారింది. కొన్ని ఆసుపత్రులకు సెల్లార్లు ఉన్నప్పటికీ వైద్యుల కార్లు, అంబులెన్స్‌లు నిలుపుతున్నారు. ఇక ఆసుపత్రికి వచ్చే ప్రత్యేక వైద్యులు, రోగుల కార్లు రోడ్లపైనే నిలిపేస్తున్నారు. దీంతో వెనక వచ్చే వాహనాలతోపాటు ఇతర అంబులెన్స్‌లు వెళ్లడానికీ ఇబ్బందిగా ఉంటుంది.

రద్దీగా ఉన్న దారుల్లో అమలు చేస్తాం



తూర్పు నియోజకవర్గంలో ఆసుపత్రులు ఉన్న కొత్తపేట మార్గంలో రోడ్లపై కార్లు అడ్డంగా పెట్టడంతో రోగులు, అంబులెన్స్‌లో వచ్చేవాళ్లు ఇబ్బందిపడుతున్నారు. దీంతో తొలి దశలో 25 తాళాలు తెప్పించి వేస్తున్నాం. ఆసుపత్రులకు అనుసంధానమైన రహదారుల్లో ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నాం. మరికొన్ని తాళాలు తెప్పిస్తున్నాం. అవి రాగానే పట్నంబజార్, రైల్వేస్టేషన్ రోడ్డు, కొత్తపేట శివాలయం రోడ్డు ఇతర రద్దీ రహదారుల్లోను అమలు చేస్తాం. **- ఎ.అశోక్‌కుమార్, గుంటూరు తూర్పు ట్రాఫిక్ సీఐ**

రోడ్లపై పార్కింగ్ చేస్తే తాళాలు వేస్తాం



రోడ్లపై ఎక్కడపడితే అక్కడ కారు పార్కింగ్ చేసి వెళ్లిపోవడంతో ట్రాఫిక్ జామ్, రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇకమీదట అలా చేస్తే తాళాలు వేస్తాం. ఇప్పటికే శంకర్‌విలాస్ కూడలి, కొరిటెపాడు కూడలి, లక్ష్మీపురం మార్గాలలో తాళాలు వేయడం ప్రారంభించాం. ఇతర మార్గాలలోను అమలు చేస్తాం.

- సింగయ్య, గుంటూరు పశ్చిమ ట్రాఫిక్ సీఐ

బకాయిలు విడుదల చేయండి

జిల్లాపరిషత్తు, న్యూస్‌టుడే: ఉమ్మడి గుంటూరు జిల్లాలో ఇసుక, మినరల్ సీనరేజి, స్టాంప్ డ్యూటీకి సంబంధించి జడ్పీకి రావాల్సిన బకాయిలను వెంటనే విడుదల చేయాలని జిల్లాపరిషత్తు ఛైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా అధికారులకు సూచించారు. జడ్పీ కార్యాలయంలో స్టాంపులు, రిజిస్ట్రేషన్లు, గనులు, భూగర్భ వనరుల శాఖల మూడు జిల్లాల అధికారులతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ గత రెండు ఆర్థిక సంవత్సరాలుగా జడ్పీకి కేటాయించాల్సిన నిధులను సత్వరం విడుదల చేయాలన్నారు. సమావేశంలో జడ్పీ సీఈవో జ్యోతిబసు, డిప్యూటీ సీఈవో సీహెచ్.కృష్ణ, ఆయా శాఖల అధికారులు, జడ్పీ విభాగాల ఏవోలు పాల్గొన్నారు.

విద్యుత్తు సరఫరాకు అంతరాయం నేడు

గుంటూరు విద్యుత్తు, న్యూస్‌టుడే: టౌన్-2 సబ్ డివిజన్ పరిధిలో విద్యుత్తు లైన్ల మరమ్మతులు చేస్తున్నందున ఈనెల 19న విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు డీఈఈ గురవయ్య తెలిపారు. దీనివల్ల శనివారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఎస్వీఎన్‌కాలనీ, నేతాజీనగర్, తారకరామనగర్ తదితర ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని పేర్కొన్నారు.

కెరీర్ కౌన్సెలింగ్‌పై అవగాహన

జిల్లాపరిషత్తు (గుంటూరు), న్యూస్‌టుడే: పాఠశాల దశలోనే భవిష్యత్తును నిర్ణయించుకుని లక్ష్య సాధన కోసం విద్యార్థులు కృషి చేయాలని కెరీర్ కౌన్సెలింగ్ శిక్షకులు ప్రత్యూష సుబ్బారావు అన్నారు. నగరంలోని పాతగుంటూరు ఎస్ఎంకేటీఎస్‌పీకేహెచ్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జిల్లా యువజన సేవలు, స్టెప్ విభాగం ఆధ్వర్యంలో కెరీర్ కౌన్సెలింగ్‌పై అవగాహన సదస్సు శుక్రవారం జరిగింది. భవిష్యత్తులో ఉన్నత స్థాయిని చేరుకోవడంతో పాటు నాయకత్వ లక్షణాలతో సమాజానికి ఉపయోగపడే అంశాల గురించి సుబ్బారావు వివరించారు. కార్యక్రమంలో జిల్లా యువజన సేవలు, స్టెప్ కార్యాలయం పర్యవేక్షకుడు టి.శ్రీనివాసరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పి.వి.నారాయణ, పాఠశాల కమిటీ ఛైర్మన్ ఎస్.ప్రవీణ్, వైస్ ఛైర్మన్ శైలజ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సందేశాత్మకంగా నాటికలు


గజల్ శ్రీనివాస్‌ను సత్కరిస్తున్న అభినయ శ్రీనివాస్ తదితరులు

గుంటూరు సాంస్కృతికం, న్యూస్‌టుడే: గుంటూరులోని శ్రీవేంకటేశ్వర విజ్ఞాన మందిరంలో మూడు రోజులుగా జరుగుతున్న నారా చంద్రబాబు నాటకోత్సవాలు శుక్రవారం రాత్రితో ముగిశాయి. అభినయ ట్రస్ట్, ఠాగూర్ మెమోరియల్ థియేటర్ ట్రస్ట్, యశోద ఫౌండేషన్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సృజనాత్మకత, సంస్కృతి సమితి సంయుక్త నిర్వహణలో ఉత్సవాలు జరిగాయి. చివరి రోజున హైదరాబాద్ కళాంజలి సంస్థవారు కంచర్ల సూర్య ప్రకాష్ రచనకు కొల్లా రాధాకృష్ణ దర్శకత్వం వహించిన రైతే రాజు నాటికను ప్రదర్శించారు. శ్రీశృంగార వల్లభ్ కాకినాడ జిల్లా వారు కబ్జా నాటికను ప్రదర్శించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో గజల్ శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొని పలు గజల్స్ ఆలపించారు. అనంతరం ఆయన్ను సన్మానించారు. డాక్టర్ రామరాజు శ్రీనివాసరావు, మానాపురం సత్యనారాయణ, జానీబాషా, గద్దె లక్ష్మి, తూము వేణు, పి.రామచంద్ర రాజు, క్రోసూరి సుబ్బారావు తదితరులు పాల్గొని నిర్వాహకుల కృషిని అభినందించారు. కార్యక్రమాన్ని అభినయ శ్రీనివాస్ నిర్వహించారు.


రైతేరాజు నాటికలో ఓ సన్నివేశం

సజ్జల వ్యాఖ్యలు సిగ్గుచేటు: కనపర్తి

పట్టాభిపురం, న్యూస్‌టుడే: పోలీసుల విచారణలో సజ్జల రామకృష్ణారెడ్డి వ్యాఖ్యలు సిగ్గుచేటని తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కనపర్తి శ్రీనివాసరావు విమర్శించారు. జిల్లా పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు. 'ముఖ్యమంత్రి చంద్రబాబుపై నోరు పారేసుకున్న వైకాపా నేతలు విజయసాయిరెడ్డి, కొడాలి నాని, ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి, అంబటి రాంబాబు, వల్లభనేని వంశీ, రోజా, పేర్ని నాని, జోగి రమేష్ తదితరుల్ని మాకు కూడా వందసార్లు చెప్పుతో కొట్టాలనిపించింది. తెదేపా కేంద్ర కార్యాలయంపై దాడి చేయడం సబబేనని, పట్టాభి చేసిన విమర్శలకు ఆయన్ని తన్నాలనిపించిందని సజ్జల మాట్లాడటం దారుణం. చంద్రబాబు కనుసైగ చేస్తే వైకాపా కేంద్ర కార్యాలయాన్ని అయిదు నిమిషాల్లో నేలమట్టం చేస్తాం. రౌడీషీటర్ అనిల్‌కుమార్ చేసిన నేరం, ప్రతి మాట వెనుక సజ్జల, సాయిరెడ్డి హస్తం ఉంది. ఆయనకు గన్‌మెన్లను ఇచ్చిందెవరు.. ఇప్పించిందెవరో హోం శాఖ విచారణ జరిపించాలి. చంద్రబాబు, లోకేశ్, పవన్ కల్యాణ్‌లను తిట్టేందుకు జగన్ ఆదేశాల మేరకు ఆకురౌడీ అనిల్‌కుమార్‌కు సజ్జల రూ.లక్షలు ముట్టజెప్పారు. ఐపీఎస్ అధికారుల్ని అడ్డుపెట్టుకుని వైకాపా నేతలు చేసిన నేరాలు, ఘోరాలకు కక్ష తీర్చుకోవాలనుకుంటే జైళ్లు, ఆసుపత్రులు సరిపోవు'.. అని పేర్కొన్నారు.

ఆహ్లాదం కనుమరుగు

అధ్వానంగా ఉద్యోగనగర్ ఉద్యానవనం

గుజ్జనగుండ్ల(ఎస్వీఎన్ కాలనీ), న్యూస్‌టుడే

గుజ్జనగుండ్లలోని ఉద్యోగనగర్ ప్రాంతంలో ఏర్పాటు చేసిన ఉద్యానవనం నగరవాసులకు ఎలాంటి ఆహ్లాదం ఇవ్వకపోగా.. ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. ఉద్యోగనగర్ ఏర్పడి రెండు దశాబ్దాలు గడిచింది. ఆ ప్రాంతంలో ఉద్యానవనంలో సౌకర్యాల కల్పన గురించి నగరపాలక సంస్థ ఏనాడూ పట్టించుకోలేదు. ఉద్యానవనం ఏర్పాటులో స్థానికులు, దాతలు తోడ్పాటు అందించారు. వాకింగ్ కోసం ఉద్యోగనగర్‌తో పాటు సమీపంలోని ఎస్వీఎన్ కాలనీ, నేతాజీనగర్, శ్రీవైష్ణవినగర్ తదితర ప్రాంతాల ప్రజలు వస్తారు. అమృత్ పథకంలో భాగంగా సుమారు రూ.45 లక్షలు కేంద్ర ప్రభుత్వ నిధులు వచ్చాయి. అందులో మూడోవంతు వెచ్చించి గత ప్రభుత్వం సామగ్రి ఏర్పాటు చేసినా మౌలిక సదుపాయాలు కల్పనపై మాత్రం దృష్టి సారించలేదు. దీంతో సమస్యలు యథాతథంగానే ఉండిపోయాయి.


విరిగిన బల్ల


బురదమయమైన వాకింగ్ ట్రాక్

వానొస్తే నడక కష్టమే..

ఉద్యానవనంలో వాకింగ్ ట్రాక్ మట్టిది కావడంతో చిన్న వర్షానికే చిత్తడిగా మారిపోతుంది. దీంతో నడకకు ఇబ్బందిగా మారుతోంది. పార్క్ అంతా పిచ్చిమొక్కలు ఉండడంతో పాముల భయంతో నడక మానేసినట్లు విశ్రాంత ఉద్యోగి నాగేశ్వరరావు చెబుతున్నారు. విరిగిపోయిన బల్లలు, చిలుము పట్టిన ప్రధాన గేటు, వర్షపు నీటి మడుగులు, కూర్చోవడానికి ఏర్పాటు చేసిన కాంక్రీట్ బల్ల మధ్యలో ఖాళీ ప్రవేశం ఉండటంతో అందులో వర్షపు నీరు చేరుతోంది. పార్క్ ప్రహరీల పక్కన ఖాళీ స్థలాల్లో ఎత్తుగా పెరిగిన పిచ్చిచెట్లు వల్ల పాములు కూడా వస్తున్నాయని వాకర్స్ చెబుతున్నారు. సాయంత్రమైతే చాలు దోమల బెడద ఎక్కువగా ఉందని వాకర్ మురళి అంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పార్క్‌లో కనీస సదుపాయాలు కల్పించాలని స్థానికులు కోరుతున్నారు.


పార్కులో నీటి మడుగు

ఉత్సాహంగా జిమ్నాస్టిక్స్ ఛాంపియన్‌షిప్ పోటీలు


టీమ్ ఛాంపియన్‌షిప్ కైవసం చేసుకున్న క్రీడాకారులకు ట్రోఫీలు అందజేసిన సుబ్బారావు

గుంటూరు క్రీడలు, న్యూస్‌టుడే: రాష్ట్రస్థాయి జిమ్నాస్టిక్స్ ఛాంపియన్‌షిప్ పోటీలు బీఆర్ స్టేడియంలో శుక్రవారం కొనసాగాయి. అండర్-12, అండర్-14, జూనియర్, సీనియర్ బాలబాలికల విభాగాల్లో పోటీలు జరిగాయి. రెండో రోజు పోటీలను డాక్టర్ రాయపాటి మమత ప్రారంభించారు. జూనియర్ బాలుర విభాగంలో గుంటూరు ప్రథమ, తూర్పు గోదావరి ద్వితీయ, కడప జిల్లా క్రీడాకారులు తృతీయ స్థానంలో నిలిచారు. అండర్-14 బాలుర విభాగంలో గుంటూరు జిల్లా ప్రథమ, కడప జిల్లా ద్వితీయ విశాఖపట్నం జిల్లా తృతీయ స్థానాలు సాధించాయి. అండర్-12 బాలుర విభాగంలో తూర్పు గోదావరి జిల్లా ప్రథమ, విశాఖపట్నం ద్వితీయ, గుంటూరు జిల్లా జట్టు తృతీయ స్థానంలో నిలిచింది. విజేతలకు ఏపీ జిమ్నాస్టిక్స్ సంఘ అధ్యక్షుడు సుబ్బారావు ట్రోఫీలు అందజేశారు. ఈనెల 19వ తేదీతో పోటీలు ముగుస్తాయని సుబ్బారావు తెలిపారు.

నర్సింగ్ ఎన్నికల్లో పోటాపోటీ

గుంటూరు వైద్యం, న్యూస్‌టుడే: ప్రభుత్వ నర్సుల సంఘం జిల్లా కార్యవర్గ ఎన్నికల్లో భాగంగా పోటీలో ఉన్న అభ్యర్థుల తుది జాబితాను సర్వజనాసుపత్రిలో ఎన్నికల అధికారి ఎం.తులసీబ్రహ్మమ్మ శుక్రవారం వెల్లడించారు. ఒక్కో పోస్టుకు ఇద్దరు చొప్పున తుది పోరులో నిలిచారు. ఆరేళ్ల తర్వాత జరుగుతున్న ఈ ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న రెండు ప్యానల్స్ అభ్యర్థులు పోటాపోటీగా ప్రచారం చేస్తున్నారు. ఉమ్మడి గుంటూరు జిల్లా వ్యాప్తంగా మొత్తం 485 మందికి ఓటు హక్కు ఉంది. ఈనెల 23న ఎన్నికలు జరగనున్నాయి. అదేరోజు ఫలితాలు వెల్లడించనున్నారు.

భగవద్గీతపై ప్రవచనాలు


మాట్లాడుతున్న సువీరానంద స్వామి

గుంటూరు సాంస్కృతికం, న్యూస్‌టుడే: బృందావన్ గార్డెన్స్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలోని పద్మావతి కల్యాణ వేదికపై బండ్లమూడి విజయలక్ష్మి సౌజన్యంతో అయిదు రోజుల పాటు నిర్వహించిన ప్రవచనాలు శుక్రవారం రాత్రితో ముగిశాయి. భగవద్గీత దశమ అధ్యాయంలోని అంశాల గురించి ప్రవచనాలు చెప్పారు. తొలుత ఆలయ పాలకమండలి అధ్యక్షుడు సీహెచ్.మస్తానయ్య, సహాయ కార్యదర్శి ఊటుకూరి నాగేశ్వరరావు జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

మోదీ, గడ్కరీ చిత్రపటాలకు పాలాభిషేకం

బ్రాడీపేట, న్యూస్‌టుడే: శంకర్ విలాస్ వంతెన విస్తరణ పనులకు రూ.98 కోట్లు కేటాయించడాన్ని హర్షిస్తూ భాజపా జిల్లా నాయకులు ప్రధాని మోదీ, కేంద్ర మంత్రి గడ్కరీల చిత్రపటాలకు శంకర్ విలాస్ కూడలిలో శుక్రవారం క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో భాజపా జిల్లా ప్రధాన కార్యదర్శులు చెరకా కుమార్‌గౌడ్, చెరుకూరి తిరుపతిరావు, నాయకులు అంబేడ్కర్, శ్రీనివాస్, రామకృష్ణ, జితేంద్ర, పెమ్మరాజు సుధాకర్, చిన్న, ప్రతాప ప్రసాద్ పాల్గొన్నారు.

ఆర్కెస్ట్రా గాయకుడు స్టాలిన్‌బాబు కన్నుమూత

గుంటూరు సాంస్కృతికం, న్యూస్‌టుడే: గుంటూరుకు చెందిన సుప్రసిద్ధ ఆర్కెస్ట్రా గాయకుడు చెట్టుపల్లి స్టాలిన్ బాబు గురువారం రాత్రి మృతి చెందారు. ఘంటసాల వలే పాడతారని ఆయనకు పేరుంది. ఆయన మృతికి మహతీ స్వరసుధ తదితర సంస్థల నిర్వాహకులు, గాయనీ, గాయకులు పలువురు సంతాపం తెలిపారు.

క్రీడా పోటీల్లో బహుమతులు


విద్యార్థులను అభినందిస్తున్న కార్యదర్శి కృష్ణప్రసాద్, తదితరులు

నవభారత్‌నగర్, న్యూస్‌టుడే: జేకేసీ కళాశాల రోడ్డులోని డాక్టర్ కేఎల్‌పీ పాఠశాల విద్యార్థులు సాంస్కృతిక, క్రీడా పోటీల్లో బహుమతులు గెలుచుకున్నారని కార్యదర్శి డాక్టర్ కె.కృష్ణప్రసాద్ తెలిపారు. ప్రతిభ చూపిన విద్యార్థులను పాఠశాల ఆవరణలో శుక్రవారం ఆయన అభినందించారు. ఇంటర్నేషనల్ కర్ణాటక మ్యూజీషియన్స్, డ్యాన్సర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన రావణకర్త విరచిత శివతాండవం ప్రపంచ రికార్డ్స్ పోటీల్లో పాఠశాల విద్యార్థులు చావలి లక్ష్మీచేతన, బజిన కమలి ప్రశంసాపత్రాలు పొందారన్నారు. సౌత్ ఇంటర్ స్టేట్ పోటీల్లో షేక్ మెహరాజ్ హైజంప్‌లో మొదటి బహుమతి, లాంగ్‌జంప్‌లో మూడో బహుమతి సాధించినట్లు చెప్పారు.

ప్రాంగణ నియామకాల్లో ప్రతిభ

ఏటీ అగ్రహారం, న్యూస్‌టుడే: టీజేపీఎస్ పీజీ కళాశాలలో ఈపీ ల్యాబ్స్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రాంగణ ఎంపికల్లో 15 మంది ఎంపికయ్యారని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్.అనితాదేవి తెలిపారు. కళాశాల కంప్యూటర్ సైన్స్ విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎంసీఏ, ఎమ్మెస్సీ కంప్యూటర్ సైన్స్ విద్యార్థులు పాల్గొన్నారు. రాత పరీక్ష, బృంద చర్చ, వ్యక్తిగత ఇంటర్వ్యూల ద్వారా ఎంపిక జరిగిందన్నారు. ఈపీ కంపెనీ హెచ్‌ఆర్ విభాగాధిపతి జాన్‌డేవిడ్ పర్యవేక్షణలో బృంద సభ్యులు ఎంపిక కార్యక్రమాన్ని పూర్తి చేశారు. ఎంపికైన వారికి మూడు రోజుల్లో నియామక పత్రాలు అందజేస్తామన్నారు. కార్యక్రమంలో విభాగాధిపతి డాక్టర్ డి.వి.చంద్రశేఖర్, మేనేజ్‌మెంట్ విభాగ అధిపతి డాక్టర్ బి.వి.హెచ్.కామేశ్వరశాస్త్రి, అధ్యాపకులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

నవరంగపూర్, న్యూస్‌టుడే: ఒడిశాలోని నవరంగపూర్ జిల్లా పపదహండి సమితి మైదల్‌పూర్ ఠాణా పరిధిలో శుక్రవారం రహదారి ప్రమాదంలో ఒకరు మృతి చెందగా, మరో ఇద్దరికి గాయాలయ్యాయి. ఐఐసీ బిపిన్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం గుంటూరు నుంచి బొలంగీర్‌కు మూలిక ఔషధాలు విక్రయించడానికి కారులో ముగ్గురు వస్తున్నారు. జాతీయ రహదారి-26పై తులసిపొదర వద్ద వాహనం అదుపు తప్పి చెట్టుకు ఢీకొట్టింది. ఈ ఘటనలో గుంటూరుకు చెందిన ఎస్.శ్రీనివాసరావు(50) మృతి చెందగా, మరో ఇద్దరు గాయపడ్డారు.

ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లతో అణగారిన వర్గాలకు అన్యాయం


మాట్లాడుతున్న కేశన శంకర్‌రావు, పక్కన క్రాంతికుమార్

గుంటూరు(ఏటి అగ్రహారం), న్యూస్‌టుడే: గతంలో మొత్తం రిజర్వేషన్లు 50 శాతం మించకూడదన్న సుప్రీంకోర్టు.. ప్రస్తుతం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లను ఎలా సమర్థిస్తుందని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేశన శంకర్‌రావు ప్రశ్నించారు. గుంటూరు నల్లపాడు రోడ్డులోని బీసీ సంక్షేమ సంఘం యువజన కార్యాలయంలో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు. అగ్రకుల పేదలకు ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల పేరిట 10 శాతం ఇస్తూ.. 50 శాతం పరిమితి మించిపోయేలా కేంద్రం చట్టం చేస్తే.. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల చట్టబద్ధతను సుప్రీం ఎలా సమర్థిస్తుందన్నారు. రాజ్యాంగం ప్రకారం నాడు సాంఘికంగా, విద్యాపరంగా వెనుకబడిన వర్గాలకు మాత్రమే రిజర్వేషన్లు ఇచ్చారన్నారు. నేడు రాజ్యాంగ మౌలిక స్ఫూర్తికి విరుద్ధంగా.. ఆర్థిక ప్రాతిపదికన అధిపత్య కులాల పేదలకు ఈడబ్ల్యూఎస్ పేరిట రిజర్వేషన్లు ఇవ్వడం, సామాజిక న్యాయ సూత్రాన్ని అపహాస్యం చేయడమే అన్నారు. కేంద్రంలోని భాజపా ప్రభుత్వం అత్యుత్సాహంతో 103వ రాజ్యాంగ సవరణ చేసి మరీ ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు ఇవ్వడం అణగారిన వర్గాలకు అన్యాయం చేయడమేనని వారు మండిపడ్డారు. బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర యువజన అధ్యక్షుడు కుమ్మర క్రాంతికుమార్ మాట్లాడుతూ ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల అంశాన్ని కూడా సుమోటోగా స్వీకరించి విస్తృత ధర్మాసనం ద్వారా విచారించి అణగారిన వర్గాలకు న్యాయం చేయాలన్నారు.

మానవ హక్కుల పరిరక్షణకు కృషి


మాట్లాడుతున్న ప్రసన్నకుమార్, పక్కన కౌన్సిల్ ప్రతినిధులు

పట్టాభిపురం, న్యూస్‌టుడే: మానవ హక్కుల పరిరక్షణ సామాజిక బాధ్యతగా భావించాలని హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఛైర్మన్ ప్రసన్నకుమార్ సూచించారు. బ్రాడీపేటలోని ఓ హోటల్‌లో హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సమావేశం శుక్రవారం నిర్వహించారు. హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ సౌత్ ఇండియా ఛైర్మన్‌గా నియమితులైన తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కసుకుర్తి హనుమంతురావు మాట్లాడుతూ వైకాపా హయాంలో మానవ హక్కులు హరించుకుపోయాయన్నారు. కౌన్సిల్ జాతీయ మహిళా విభాగం ఛైర్‌పర్సన్ వాసిరెడ్డి ప్రసన్న రాధిక మాట్లాడుతూ మత్తు పదార్థాలను నియంత్రించలేకపోవడంతో మహిళలపై దాడులు అధికమయ్యాయన్నారు. కార్యక్రమంలో తెదేపా నగర అధ్యక్షుడు డేగల ప్రభాకర్, రాష్ట్ర పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి మద్దిరాల మ్యాని, డ్రగ్స్, క్రైమ్ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు శివరామకృష్ణారావు పాల్గొన్నారు.

గర్భిణుల నమోదు నూరుశాతం జరగాల్సిందే

గుంటూరు వైద్యం, న్యూస్‌టుడే: జిల్లాలో గర్భిణుల నమోదు కార్యక్రమం నూరుశాతం జరగాల్సిందేనని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి విజయలక్ష్మి స్పష్టం చేశారు. డీఎంహెచ్‌వో కార్యాలయంలో సూపర్‌వైజర్లతో శుక్రవారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో విజయలక్ష్మి మాట్లాడారు. హైరిస్క్ గర్భిణులను ప్రతి నెలా 9న పీహెచ్‌సీలో వైద్యాధికారి పరీక్షించేవిధంగా చూడాలన్నారు. కాన్పు తేదీ కంటే ముందుగానే గర్భిణి ఆసుపత్రికి సకాలంలో వెళ్లేలా పర్యవేక్షించాలన్నారు. రక్తహీనత ఉన్నవారికి ప్రసవ సమయంలో రక్తం అవసరమయ్యే అవకాశం ఉన్నందున ఆమె బంధువుల్లో రక్తదానం చేసేవారిని ముందస్తుగానే సిద్ధం చేసుకోవాలని సూచించాలన్నారు. ప్రతి గర్భిణికి అభ గుర్తింపు సంఖ్య నమోదు చేసుకునేలా చూడాలన్నారు. సమావేశంలో పీవోలు శ్రావణబాబు, రత్నమన్మోహన్, అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.